

నేటి దర్శిని తెలుగు దిన పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించగలరు.
సెల్ : 94920 33365

WWW.NETIDARSHINI.COM


# నేటి దర్శిని

RNI NO: TGTEL/25/A0471

తెలుగు దిన పత్రిక

సత్య శోధనే మా లక్ష్యం...

రిపోర్టర్లు కావలెను

జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి దర్శిని ఆహ్వానం పలుకుతుంది. తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.


Contact Number 9059328777

రంగారెడ్డి మంగళవారం 17-03-2026 సంపుటి: 01 సంచిక : 272 వేల: 2 రూ పేజీలు :08 సంపాదకులు: కట్ట హిమ పావని

Ranga Reddy Tuesday 17-03-2026 Volume :01 Issue: 272 Cost: 2 Pages:08 Editor : Katta HimaPavani



## మార్చి 31 వరకు
# తెలంగాణ అసెంబ్లీ

- 20న సభల బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి
- ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి సెలవులు
- బీఏసీ సమావేశంలో నిర్ణయం

**హైదరాబాద్, మార్చి 16 (నేటి దర్శిని):**
తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మార్చి 31 వరకు జరగనున్నాయి. ఈ మేరకు బీఏసీ సమావేశంలో నిర్ణయించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షత బీఏసీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సమావేశాల నిర్వహణపై కీలక నిర్ణయం తీసుకున్నారు. మార్చి 16 నుంచి మార్చి 31 వరకు సమావేశాలను నిర్వహించాలని బీఏసీలో నిర్ణయించారు. సోమవారం ఉదయం గవర్నర్ శివప్రతాప్ శుక్లా ప్రసంగంతో అసెంబ్లీ సమావేశాలు

-మిగతా 2 లో



## ప్రతి పౌరుడికి అభివృద్ధిలో
# భాగస్వామ్యం

3ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

### ఆమేరకు తెలంగాణ బడ్జెట్ రూపకల్పన

- 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు
- దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది
- ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి
- గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల పెట్టుబడులు
- హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు
- రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం
- మూసీనది ప్రక్షాళనకు పథకాల రచన చేపట్టాం
- ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరిక
- తెలంగాణ అసెంబ్లీ సమావేశాల తొలిరోజు గవర్నర్ ప్రసంగం
- తొలుత తెలుగులో ప్రసంగం ప్రారంభించిన గవర్నర్ శుక్లా

**హైదరాబాద్, మార్చి 16 (నేటి దర్శిని):**
ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు. ప్రపంచానికే దిక్సూచిగా తెలంగాణ నిలుస్తోందని అన్నారు. ఏడాది కాలంలో సంక్షేమ ఫలితాలు అందరికీ అందేలా తీసుకురావడానికి చర్యలు

-మిగతా 2 లో

# ఇరాన్ డ్రోన్ దాడులు తీవ్రం

- దుబాయ్ ఎయిర్‌పోర్ట్ సమీపంలో దాడి
- ఇంధన ట్యాంకర్ వద్ద చెలరేగిన మంటలు

**టెహ్రాన్,**
ఇరాన్ తో ఇజ్రాయెల్, అమెరికా యుద్ధంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్, అమెరికా దాడులకు ప్రతీకారంగా ఇరాన్.. డ్రోన్ దాడుల ను తీవ్రతరం చేసింది. తన పొరుగుదేశాల్లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా డ్రోన్‌లతో విరుచుకుపడుతోంది. సోమవారం తెల్లవారుజామున దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం సమీపంలో డ్రోన్ దాడులు చేసింది. ఈ సందర్భంగా ఒక డ్రోన్ ఇంధన ట్యాంక్‌ను ఢీకొట్టడంతో భారీగా మంటలు చెలరేగాయి. దాంతో విమానాశ్రయంలోని అన్ని విమానాలను తాత్కాలికంగా నిలిపివేశారు. విమానాశ్రయాన్ని మూసివేసినట్లు దుబాయ్ సివిల్ ఏవియేషన్ అథారిటీ అధికారులు ప్రకటించారు. ప్రయాణికులు, ఎయిర్‌పోర్టు సిబ్బందికి సేఫ్టీ నోటీస్



-మిగతా 2 లో

# గల్ఫ్ యుద్ధం వేళ చైనా దూకుడు

- తైవాన్ దిశగా యుద్ధనౌకలు, విమానాల మొహరింపు

**తైపీ, మార్చి 16 (నేటి దర్శిని):**
గల్ఫ్ యుద్ధంతో అంతా అటువైపు దృష్టి పెట్టగా చైనా మరోమారు తైవాన్‌పై దృష్టి సారించింది. గత రెండు వారాలుగా కొంత నిశ్శబ్దంగా ఉన్న చైనా సైన్యం.. మళ్ళీ తైవాన్ సరిహద్దుల్లో తన ప్రాబల్యాన్ని చాటుకోవడం మొదలుపెట్టింది. తైవాన్ రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం, గత 24 గంటల్లో భారీ సంఖ్యలో ,

-మిగతా 2 లో




# అన్ని రాష్ట్రాల్లో ఎల్పీజీ స్టాక్ ఉంది

- గృహ వినియోగదారులకు వంద శాతం ఎల్పీజీ సరఫరా చేస్తాం
- వంట గ్యాస్ సరఫరాపై కేంద్రం కీలక ప్రకటన



**న్యూఢిల్లీ,**
వంట గ్యాస్ సరఫరాపై కేంద్రం కీలక ప్రకటన చేసింది. గృహ వినియోగదారులకు వంద శాతం ఎల్పీజీ సరఫరా చేస్తామని కేంద్రం స్పష్టం చేసింది. అన్ని రాష్ట్రాల్లో ఎల్పీజీ స్టాక్ ఉందని తెలిపింది. హర్మూజ్ దగ్గర భారత నౌకలన్నీ క్షేమంగానే ఉన్నాయని, శివాలిక్ నౌకలో 48 వేల మెట్రిక్ టన్నుల గ్యాస్ ఉందని కేంద్రం వెల్లడించింది. కాగా, ఖతార్ నుండి లిక్విడ్ పెట్రోలియం గ్యాస్‌తో బయలుదేరిన 'శివాలిక్' నౌక సురక్షితంగా గుజరాత్‌లోని ముంద్రా పోర్టుకు చేరుకుంది. హోర్ముజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతలు పతాక స్థాయిలో ఉన్న సమయంలో ఈ నౌక రాక ప్రాధాన్యత సంతరించుకుంది. కేంద్రం కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరాను పూర్తిగా నిలిపి వేసింది. దీంతో దేశ వ్యాప్తంగా ఉన్న హోటళ్లు, రెస్టారెంట్లు మెల్లమెల్లగా మూతపడుతున్నాయి. హాస్టల్స్ మెనూను పూర్తిగా మార్చేశాయి.

-మిగతా 2 లో



# ట్రంప్‌కు షాక్

- హోర్ముజ్'కు నౌకలు పంపించబోమన్న ఆస్ట్రేలియా, జపాన్
- దౌత్యమే పరిష్కారమన్న ఇటలీ
- సైనిక కార్యకలాపాలు నిలిపివేయాలన్న చైనా
- శత్రువులకే మూసివేశామన్న ఇరాన్

**వాషింగ్టన్**
అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు చుక్కెదురైంది. అంతర్జాతీయ చమురు సరఫరాకు ప్రధాన రవాణా మార్గమైన హోర్ముజ్ జలసంధి మీదుగా రవాణా సాగేందుకు బల ప్రదర్శన చేయాలన్న ట్రంప్ ప్రతిపాదనలను మిత్రపక్షాలే తిరస్కరించాయి. పశ్చిమాసియాలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న భీకర దాడులు, ఇరాన్ ప్రతిఘటనతో చమురు రవాణా సంక్షోభంలో పడటంతో, ట్రంప్ మిత్రపక్షాల సహాయాన్ని కోరుతున్నారు. ట్రంప్ పిలుపును మిత్ర దేశాలు ఆస్ట్రేలియా, జపాన్‌లు తిరస్కరించాయి. తాము యుద్ధ నౌకలను అక్కడకు పంపలేమని స్పష్టం చేశాయి. ఈ అంశంపై ముందు అమెరికాతో చర్చలు జరపాల్సి వుందని దక్షిణ కొరియా పేర్కొంది. ఇటలీ విదేశాంగ మంత్రి ఆంటానియో తజాని మాట్లాడుతూ, హోర్ముజ్‌లో నెలకొన్న సంక్షోభాన్ని పరిష్కరించాలంటే దౌత్యమే సరైన మార్గమని బ్రస్సెల్స్‌లో విలేకర్లతో మాట్లాడుతూ

-మిగతా 2 లో

# కేంద్రం తీరువల్లే 'గ్యాస్ కష్టాలు



2 లో

## ఎమ్మెల్యేలు హాజరు
# కావాల్సిందే


### శాసనసభ సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను సీఎం ఆదేశం

- అన్ని సమస్యలపై అవగాహనతో సిద్ధం కావాలి
- ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలతో సిద్ధంగా ఉండాలి
- సిఎల్పీ సమావేశానికి కొందరు డుమ్మాపై సీరియస్
- గవర్నర్ ప్రసంగం మనకు రోడ్ మ్యాప్ లాంటిది
- కెసిఆర్ హయాంలో విపక్షానికి మాట్లాడే సమయం ఇవ్వలేదు
- సిఎల్పి సమావేశంలో సిఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు



**హైదరాబాద్, మార్చి 16 (నేటి దర్శిని):**
శాసనసభ సమావేశాలకు సభ్యులంతా తప్పనిసరిగా హాజరు కావాలని పార్టీ ఎమ్మెల్యేలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. వివిధ అంశాలపై ఎమ్మెల్యేలు అవగాహన పెంచుకోవాలని, వారికి మంత్రులు సమయమివ్వాలని సూచించారు. తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో సీఎల్పీ సమావేశమైంది. ఈ సందర్భంగా పలు అంశాలపై సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతిపక్షాలు లేవనెత్తే అంశాలపై సమాధానం ఇచ్చేందుకు పూర్తి సమాచారం దగ్గర ఉంచుకోవాలన్నారు. ఏదో ఒక సాకుతో సభ్యులు సభకు గైర్హాజరు కావొద్దన్నారు.

-మిగతా 2 లో




## కొత్త గవర్నర్‌తో అబద్దాలు
# చెప్పించిన కాంగ్రెస్

- గవర్నర్ ప్రసంగం డొల్ల...చిత్తు కాగితంతో సమానం
- ఆరు గ్యారెంటీల ప్రస్తావన లేకుండా చేశారు
- మహిళలకు ఇస్తామన్న 2500 హామీ ఏమయ్యింది
- గవర్నర్ ప్రసంగంపై బీఆర్ఎస్ నేతల విమర్శలు

**హైదరాబాద్, మార్చి 16 (నేటి దర్శిని):**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో తొలిరోజు నూతన గవర్నర్ ప్రసంగంలో అబద్దాలు పలికించారని మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడారు. గవర్నర్ ప్రసంగం మొత్తం డొల్ల అని, చిత్తు కాగితంతో సమానమని పేర్కొన్నారు. కొత్తగా వచ్చిన గవర్నర్ తో ఈ ప్రభుత్వం పచ్చి అబద్దాలు చెప్పించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన స్కీంల గురించి గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని,ఉన్నదల్లా కాంగ్రెస్ స్కాముల గురించే ఉందని అన్నారు. గవర్నర్ ప్రసంగంతో ప్రజలను

-మిగతా 2 లో

WWW.NETIDARSHINI.COM
RNI NO: TGTEL/25/A0471
తెలుగు దిన పత్రిక

## మార్చి 31 వరకు తెలంగాణ అసెంబ్లీ

(మొదటి తరువాయి)

ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగం అనంతరం స్పీకర్ సభను మంగళవారం వాయిదా వేశారు. అనంతరం స్పీకర్ ఛాంబర్‌లో బీఏసీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై చర్చించారు. మార్చి 17, 18న గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదం తెలిపే తీర్మానంపై చర్చ జరగనుంది. ఈనెల 20న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం బడ్జెను ప్రవేశపెట్టనుంది. ఆపై 23 నుంచి 26 వరకు బడ్జెట్‌పై చర్చలు జరపనున్నారు. మార్చి 31న ద్రవ్య వినిమియ బిల్లుపై చర్చ జరగనుంది. అలాగే ఉగాది, రంజాన్, శ్రీరామనవమికి అసెంబ్లీకి సెలవులు ప్రకటించనున్నారు. బీఏసీ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, విప్ బీర్ల ఐలయ్య హాజరయ్యారు. బీఆర్ఎస్ నుంచి హరీశ్ రావు, కేపీ వివేక్ హాజరవగా.. బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, ఎంఐఎం నుంచి అక్బరుద్దీన్, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు సమావేశంలో పాల్గొన్నారు.

## ఇరాన్ డ్రోన్ దాడులు తీవ్రం

(మొదటి తరువాయి)

జారీచేశారు. విమానాల స్టేటస్ తెలుసుకునేందుకు విమానయాన సంస్థలను సంప్రదించాలని ప్రయాణికులకు సూచనచేశారు. అంతేగాక పలు విమానాలను అల్ మక్తూమ్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మళ్లించినట్లు ఎయిర్‌పోర్ట్ అధికారులు తెలిపారు. ఇంధన ట్యాంక్‌కు అంటుకున్న మంటలను ఆర్పేందుకు దుబాయ్ సివిల్ డిఫెన్స్ సిబ్బంది తీవ్రంగా శ్రమిస్తున్నారు. సమీపంలోని ప్రజలు ఇళ్లల్లోనే ఉండాలని అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇంధన ట్యాంక్‌పై దాడి నేపథ్యంలో ఈ ప్రాంతంలోని కీలకమైన ఇతర మౌలిక సదుపాయాల వద్ద భద్రత పెంచినట్లు అధికారులు పేర్కొన్నారు.

## గల్ఫ్ యుద్ధం వేళ చైనా దూకుడు

(మొదటి తరువాయి)

నౌకలు చైనా యుద్ధ విమానాలు తైవాన్ గగనతలంలోకి ప్రవేశించాయి. కాగా, ఫిబ్రవరి 27 నుండి మార్చి 13 వరకు తైవాన్ సరిహద్దుల్లోకి చైనా యుద్ధ విమానాల రాక గణనీయంగా తగ్గింది. సాధారణంగా ప్రతిరోజూ పదుల సంఖ్యలో విమానాలను పంపే చైనా, ఈ 16 రోజుల కాలంలో కేవలం 7 విమానాలను మాత్రమే పంపింది. అయితే, ఈ ఆకస్మిక విరామానికి కారణమేంటో రక్షణ నిపుణులకు సైతం అంతుచిక్కలేదు. కానీ, ఆదివారంనుండి చైనా మళ్ళీ తన దూకుడును పెంచింది. తైవాన్ చుట్టూ సుమారు 26 చైనా సైనిక విమానాలను గుర్తించారు. వీటిలో 16 విమానాలు తైవాన్ నైరుతి ఎయిర్ డిఫెన్స్ ఐడెంటిఫికేషన్ జోన్ లోకి ప్రవేశించాయి. విమానాలతో పాటు 7 చైనా యుద్ధ నౌకలు కూడా తైవాన్ సముద్ర తీరానికి సమీపంలో చక్కర్లు కొడుతున్నాయి. ఫిబ్రవరి 25న 30 విమానాలు వచ్చిన తర్వాత, మళ్ళీ ఈ స్థాయిలో విమానాలు రావడం ఇదే తొలిసారి. ఇలాఉండగా, మార్చి 31న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాలో పర్యటించనున్నారు. ఇక, చైనా విమానాలు లేని సమయంలో కూడా వారి యుద్ధ నౌకలు సముద్రంలోనే ఉన్నాయని తైవాన్ రక్షణ మంత్రి వెల్లింగ్టన్ కూ స్పష్టం చేశారు. చైనా నుండి ముప్పు ఏమాత్రం తగ్గలేదని.. తాము నిరంతరం అప్రమత్తంగానే ఉన్నామని ఆయన పేర్కొన్నారు.

## అన్ని రాష్ట్రాల్లో ఎల్పీజీ స్టాక్ ఉంది

(మొదటి తరువాయి)

కేవలం ఒక కర్రీతో సరిపెడుతున్నాయి. గ్యాస్ కొరత కారణంగా పలు దేవాలయాలు తాత్కాలికంగా ప్రసాదం తయారీని నిలిపివేశాయి. సీఎన్జీ బంకుల్లోనూ గ్యాస్ నిల్వలు అడుగంటుతున్నాయి. దీని కారణంగా గ్యాస్‌తో నడిచే వందలాది ఆటోలు నిలిచిపోతున్నాయి. డొమస్టిక్ గ్యాస్ సిలిండర్ల వినియోగదారులకు కూడా కష్టాలు తప్పటం లేదు. బుకింగ్, డెలివరీ విషయంలో నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. గ్యాస్ సిలిండర్ కోసం వినియోగదారులు గంటల తరబడి క్యూలో వేచి ఉంటున్నారు. యుద్ధ పరిస్థితులకు తోడు.. పండుగ సమయం కావటంతో గ్యాస్ సిలిండర్లకు ఎక్కువ డిమాండ్ ఏర్పడింది. మండుటెండను సైతం లెక్క చేయకుండా జనం గంటల తరబడి క్యూ లైన్‌లో నిలబడి సిలిండర్ తీసుకుంటున్నారు

## కేంద్రం తీరువల్లే 'గ్యాస్ కష్టాలు

ప్రతిపక్షాల ఆందోళన

ప్రభుత్వానిదే బాధ్యత : మల్లికార్జున్ ఖర్గే

ప్రజల వద్దకు వెళ్తే సంక్షోభం లోతు అర్థమవుతుంది :జాన్ బ్రిట్టాస్

**న్యూఢిల్లీ**



దేశంలో నెలకొన్న వంట గ్యాస్ సంక్షోభంపై ప్రతిపక్షాలు పార్లమెంటులో ఆందోళన చేపట్టాయి. సంక్షోభాన్ని దృష్టిలో ఉంచుకుని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రతిపక్ష నేతలు విమర్శించారు. సోమవారం వంట గ్యాస్ సంక్షోభంపై రాజ్యసభ దద్దరిల్లింది. జీరో అవర్‌లో రాజ్యసభ ప్రతిపక్షనేత మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. వంట గ్యాస్ కొరత లేదని ప్రభుత్వం చెబుతున్న మాటలు తప్పని వాస్తవ పరిస్థితులు నిరూపిస్తున్నాయని చెప్పారు. గల్ఫ్ యుద్ధం, హార్ముజ్ జలసంధి దిగ్బంధనం వల్ల ఏర్పడిన ఇంధన సంక్షోభాన్ని ఎదుర్కోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గ్యాస్ సమస్య మధ్య తరగతి, రెస్టారెంట్లు, హాస్టళ్లు, వాణిజ్య వినియోగదారులను ప్రభావితం చేస్తోందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎల్పిజి లభ్యత, ధర స్థిరత్వం తీవ్రమైన సమస్యలుగా మారాయనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించాలని అన్నారు. హార్ముజ్ జలసంధి దిగ్బంధనంతో తలెత్తిన ఇంధన సంక్షోభాన్ని పరిష్కరించడంలో ప్రభుత్వం సరిగ్గా వ్యవహరించలేదని, దేశవ్యాప్తంగా వంట గ్యాస్ సిలిండర్ల తీవ్ర కొరతకు ప్రభుత్వమే కారణమని విమర్శించారు. రెస్టారెంట్లు, హాస్టళ్లు, కమ్యూనిటీ కిచెన్‌లను మూసివేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. వైపు వంట గ్యాస్ సిలిండర్లను అధిక ధరలకు అమ్ముతున్నారని పేర్కొన్నారు. ఎల్పిజి సరఫరాపై కేంద్రం ముందస్తు ప్రణాళిక వేసుకుని ఉంటే, ఈ పరిస్థితి తలెత్తేది కాదని పేర్కొన్నారు. ఖర్గే ఎరువుల సరఫరా కొరతను కూడా ఎత్తిచూపారు. సిలిండర్ కోసం వెయిటింగ్ సమయాన్ని కూడా 21 నుంచి 25 రోజులకు పెంచారని, ఇది బ్లాక్ మార్కెటింగ్‌కు దారి తీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెట్రోలియం మంత్రి హరిదీప్ సింగ్ పూరి దేశంలో ఎల్పిజి సరఫరాపై తప్పుడు సమాచారం ఇస్తున్నారని అన్నారు.

## ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం

(మొదటి తరువాయి)



తీసుకుంటున్నామని గవర్నర్ తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. రాష్ట్రాన్ని కోర్, ప్యూర్, రేర్‌గా విభజించామని, హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించామని గవర్నర్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు చేపట్టామని గవర్నర్ తెలిపారు. ప్రజలకు రక్షణ, భద్రత కల్పించేందుకు నాలుగు కమిషనరేట్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మూసీనది ప్రక్షాళనకు ప్రణాళికలు రచిస్తున్నామని, తొలి దశలో హిమాయత్‌సాగర్ నుంచి గాంధీసరోవర్ వరకు అభివృద్ధి చేపడతామని ఆయన చెప్పారు. మూసీలో మురుగు నీరు చేరకుండా 39 ఆర్ఓబిలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఓఆర్ఆర్ మాదిరిగా రీజినల్ రింగ్ రోడ్ ఏర్పాటు చేయబోతున్నా మని గవర్నర్ తెలిపారు. పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలించాలని నిర్ణయించామని గవర్నర్ తెలిపారు. ఆర్ఆర్ఆర్ చుట్టూ ఎమ్ఎస్ఎమ్ఈ పార్కులు ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నా యని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోందని గవర్నర్ వెల్లడించారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరాయన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి రేర్ నమూనా రూపొందించామని తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలుకు 99 రోజుల కార్యాచరణ రూపొందించి నట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 64,697 పిటిషన్లలో 47,670 పరిష్కరించామని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందనిశుక్లా అన్నారు. ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. శ్రమించేతత్వం గల తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు. ప్రజా కేంద్రీకృత పాలన ప్రభుత్వ విధానం. విజన్-2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మ్యాప్ రూపొందించాం. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలకు చేరింది. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్ అనుసరిస్తున్నాం. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుతుందని అంచనా. జీహెచ్ఎంసీని ఇటీవలే 3 కార్పొరేషన్లుగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించాం. హైడ్రా ద్వారా రూ.60వేల కోట్ల ప్రభుత్వ ఆస్తులను కాపాడాం.23వ బయో ఆసియా సదస్సు ద్వారా రూ.1700 కోట్ల పెట్టుబడులను ఆకర్షించాం. జీసీసీలలో 20 శాతం ఆతిథ్యం ఇస్తూ హైదరాబాద్ గ్లోబల్ టెక్ హబ్‌గా మారింది. ప్రపంచ పెట్టుబడులకు గమ్యస్థానంగా తెలంగాణ కొనసాగుతోంది. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ రంగం 9.39లక్షల ఉద్యోగాలు కల్పిస్తోందని అన్నారు. గతేడాది వానాకాలంలో రైతుభరోసా కింద రూ.8,744 కోట్లు ఇచ్చాం. పంట రుణమాఫీ కోసం రూ.20,616 కోట్లు ఖర్చు చేశాం. సాగునీటి రంగానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. కొత్తగా 15.12లక్షల రేషన్ కార్డులు ఇచ్చాం. 3.38 కోట్ల మందికి సన్న బియ్యం అందిస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు రూ.9,222 కోట్లు ఆదా అయ్యాయి. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు చర్యలు చేపట్టాం. ఈగల్ ప్రత్యేక బృందం ద్వారా డ్రగ్స్‌సమస్యను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నాం. టీజీపీఎస్సీ, ఇతర నియామక బోర్డులను సంస్కరించాం. రికార్డు సమయంలో 67,763 ఉద్యోగాలను భర్తీ చేశాం. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాం' అని గవర్నర్ తన ప్రసంగంలో పేర్కొన్నారు. తొలుత గవర్నర్ అసెంబ్లీకి చేరుకోగానే సిఎం రేవంత్ రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌లు స్వాగతం పలికారు. అయితే శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు నిరసనకు దిగారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ, ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్ ప్రసంగం సందర్భంగా సభలో నిలబడి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన వ్యక్తం చేశారు . బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్యే గవర్నర్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

## ఎమ్మెల్యేలు హాజరు కావాల్సిందే

(మొదటి తరువాయి)

సీఎల్పీకి పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంపై సీఎం సీరియస్ అయ్యారు. సీఎల్పీకి రాలేనంత బిజీగా ఉన్నారా అని ప్రశ్నించారు. మీడియాతో చిట్‌చాట్‌లు చేయవద్దన్నారు. ప్రజా ప్రభుత్వంలో మూడోసారి బడ్జెట్ ప్రవేశపెట్టబోతున్నామని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ప్రాధాన్యం, భవిష్యత్ ప్రణాళికలకు సంబంధించి గవర్నర్ శివప్రతాప్ శుక్లా తన ప్రసంగంలో వివరించారని తెలిపారు. గవర్నర్ ప్రసంగం రాష్ట్ర ప్రభుత్వానికి రోడ్ మ్యాప్ లాంటిదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ ప్రభుత్వ వైఫల్యాలపై చర్చించాల్సిన సమయం అయిపోయిందని అన్నారు. ప్రభుత్వ భవిష్యత్ ప్రణాళికలు, ప్రజలకు ఏం చేయబోతున్నామనే విషయంపై దృష్టి సారించాలని సూచించారు. సభలో మాట్లాడే అంశాలపై ప్రభుత్వ విప్‌ల మధ్య సమన్వయం ఉండాలని ఆదేశించారు. సభలో చర్చ పక్కదారి పట్టకుండా, సభా సమయం వృథా కాకుండా సమర్థవంతంగా నడిపేలా చూడాలని దిశానిర్దేశర చేశారు. కేసీఆర్ హయాంలో.. అసెంబ్లీలో ప్రజా సమస్యలపై మాట్లాడటానికి తమకు సమయం ఇవ్వలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రస్తావించారు. సీఎల్పీ నేతగా ఉన్న మల్లు భట్టి విక్రమార్కకు, జానారెడ్డికి కూడా మైక్ ఇవ్వలేదని ఆగ్రహించారు. సెషన్ మొత్తం సస్పెండ్ చేసి ఎమ్మెల్యేగా ఉన్నన్ని రోజులు తనను సభకు రాకుండా చేశారని ధ్వజమెత్తారు. అసెంబ్లీ సమావేశాల సమయంలో హాజరు విషయంలో ఎమ్మెల్యేలు నిర్లక్ష్యం వహించొద్దని హుకుం జారీ చేశారు. మహిళా శాసన సభ్యులు హాజరుతో పాటు చర్చల్లో పాల్గొనాలని మార్గనిర్దేశర చేశారు. సభా చర్చల్లో మహిళా సభ్యుల భాగస్వామ్యం అవసరమని తెలిపారు. ఇది మన ప్రభుత్వం.. ఇప్పుడు మనం వేసుకునే రోడ్ మ్యాప్‌నే వచ్చే ఎన్నికలకు అజెండా అవుతుందని అన్నారు. వేసవి నేపథ్యంలో తాగునీటి సమస్యపై ఫోకస్ పెట్టాలని ఆదేశించారు. 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.అసెంబ్లీ కమిటీలను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర రాష్ట్రాల్లో పర్యటించి పలు సమస్యలు, ఆయా ప్రభుత్వ విధానాలను అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశర చేశారు. రాజకీయాల్లో వ్యక్తిగత డ్యామేజీ ఉండదని.. ఆది వ్యవస్థ మొత్తాన్ని డ్యామేజ్ చేస్తోందని అన్నారు. వ్యవస్థను నిలబెట్టుకుంటేనే రాజకీయాల్లో మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ, ప్రభుత్వ పరమైన లైన్‌లోనే అందరూ స్పందించాలని సూచించారు.

## కొత్త గవర్నర్‌తో అబద్దాలు చెప్పించిన కాంగ్రెస్

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని, 6 గ్యారంటీలు, 420 హామీల పై గవర్నర్ ప్రసంగంలో లేదని పేర్కొన్నారు.మహిళలకు ఇస్తామని చెప్పిన రూ. 2,500 గురించి ప్రస్తావనే తేలేదని ,రెండేళ్ల నుంచి మహిళలను మోసం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు వృద్ధులు , వితంతువులు , వికలాంగుల గురించి ప్రస్తావనే తేలేదని పేర్కొన్నారు. కేసీఆర్ ఇచ్చిన రైతు బంధు కూడా సక్కగా రావడం లేదని రైతులు నిలదీస్తు న్నారని వివరించారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని దుయ్యబట్టారు. కేసీఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి మేము ఇచ్చామని చెప్పుకుంటున్నారు. 12 వేల ఉద్యోగాలు ఇచ్చి 60 వేల ఉద్యోగాలు ఇచ్చామని గవర్నర్ తో అబద్ధం చెప్పించారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు అయ్యేంత వరకు పోరాటం చేస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలకు చట్ట బద్దత కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ డిమాండ్ చేశారు. సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో గవర్నర్ ప్రసంగం ముగిసేంత వరకు నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలిపామని వెల్లడించారు. అసెంబ్లీ సాక్షిగా ఆరు గ్యారెంటీలకు చట్ట బద్ధత కల్పిస్తామని కాంగ్రెస్ చెప్పిందని, అసెంబ్లీ దేవాలయం లాంటిది, దేవాలయం లాంటి అసెంబ్లీలో అబద్దాలు చెప్పారని ఆరోపించారు. కొత్తగా వచ్చిన గవర్నర్ తో అబద్దాలు చెప్పించారని, అబద్దాలు చెప్పినందుకు గవర్నర్ దేవాలయాలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చిందని విమర్శించారు. అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల్లో గవర్నర్ చేత కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధం చెప్పించిందని ఎమ్మెలేయ పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ఆరు గ్యారెంటీ ల గురించి గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద పేర్కొన్నారు. మొదటి వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు చేస్తామని హామీ ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లకు పైగా అవుతుంది. ఇచ్చిన హామీలపై గవర్నర్ ప్రసంగంలో ఉంటుందేమో అనుకున్నాం. కాని ఆ ఊసే లేదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడో బ్జడెట్ ప్రవేశ పెడుతుందని అన్నారు. రైతు భరోసా 15 వేలు ఇస్తామని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదు. రైతు భరోసా ఇస్తున్నాం. రైతుల అకౌంట్లో పడుతుందో, లేదో నాకు తెలియదని రేవంత్ రెడ్డి నిర్లక్ష్యంగా మాట్లాడారని ఆరోపించారు. కళ్యాణ లక్ష్మి , తులం బంగారం ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదు. ఒకే ఇంట్లో ఇద్దరికి పించన్లు ఇస్తామని చెప్పారు. యువకులకు రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఈ అంశాలు గవర్నర్ ప్రసంగంలో లేనే లేదని అన్నారు. రాహుల్ గాంధీ అశోక్ నగర్ వెళ్లి యువకులను రెచ్చగొట్టారని ఆరోపించారు.

## ట్రంప్‌కు షాక్

(మొదటి తరువాయి)

వ్యాఖ్యానిం చారు. ఎర్ర సముద్రంలో పలు నావికా మిషన్‌లలో ఇటలీ పాల్గొంటోందని, వాటిని హార్ముజ్‌కు విస్తరించే అవకాశం లేదని స్పష్టం చేశారు.
ఈ నేపథ్యంలో ట్రంప్ మాట్లాడుతూ, హార్ముజ్ ద్వారా రవాణా అయ్యే చమురుపై ఆధారపడిన ఏడు దేశాలను కలిసి రావాల్సిందిగా కోరినట్లు చెప్పారు. ఆ ఏడు దేశాల పేర్లేమిటో ఆయన వెల్లడించలేదు. అందులో చైనా, ఫ్రాన్స్, బ్రిటన్ సహా పలు దేశాలు వున్నట్లు తెలుస్తోంది. నాటో సభ్య దేశాలు కూడా యుద్ధ నౌకలను పంపి, హార్ముజ్‌ను తెరిచి వుంచేందుకు సాయపడాలని ఆయన కోరారు. లేనిపక్షంలో నాటో భవిష్యత్ ప్రమాదంలో పడుతుందని హెచ్చరించారు. "స్పందించకపోయినా లేక ప్రతికూలంగా స్పందించినా అది నాటో భవితవ్యానికి చాలా చెడ్డది." అంటూ ఆయన వ్యాఖ్యానించారు. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరగ్చి స్పందిస్తూ, హార్ముజ్‌ను మూసివేయలేదని, తెరిచే వుంచామని చెప్పారు. తమ శత్రువులకు మాత్రమే దాన్ని మూసివేశామని చెప్పారు. ఎవరైతే దురాక్రమణ చర్యలకు దిగారో వారికి, వారి మిత్రులకు ఈ జలసంధి మీదుగా ఎలాంటి అనుమతి లేదని తేల్చి చెప్పారు. ఏ ఒక్క అమెరికా నౌక కూడా గల్ఫ్‌లోకి ప్రవేశించే హక్కు లేదని ఆయన వ్యాఖ్యానించారు.

# ప్రజల భద్రతే పోలీసుల లక్ష్యం

- రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాలపై అవగాహన పెంచాలి:
- జిల్లా ఎస్పీ డి.జానకి ఐపిఎస్




**మిడ్జిల్, మార్చి16, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో) :** మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని రికార్డులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతి మరియు స్టేషన్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్ అధికారులు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి త్వరితగతిన పరిష్కరించాలన్నారు. నేరాల నియంత్రణలో పోలీసులు అప్రమత్తంగా ఉండి చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న “అర్రైవ్ అలైవ్ (ూతీతీఱజవ ాశ్రీఱజవ)” కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజలకు విస్తృతంగా అవగాహనలి కల్పించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని, హెల్మెట్ వినియోగం, అతివేగం నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకుండా ఉండేలా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.అలాగే మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ప్రమాదాలు, సమాజంపై పడే ప్రతికూల ప్రభావాల గురించి ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించాలని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. మహిళలు, పిల్లలు మరియు వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హన్వాడ సబ్ ఇన్స్పెక్టర్ వెంకటేష్ మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## పలు సమస్యలతో సతమతమవుతున్న 7వ వార్డు వెంకటేశ్వర కాలనీవాసులు.....



**ఆమనగల్, మార్చి16(నేటి దర్శిని ప్రతినిధి);** ఆమనగల్ మునిసిపాలిటీ లో ఏడవ వార్డు పరిధిలో ని వెంకటేశ్వర కాలనీ ప్రజలు పలు సమస్యలతో సతమతమవుతున్నారు. పేరుకే వెంకటేశ్వర కాలనీ అంటే క్లాస్ అని ఇక్కడ కనిపిస్తున్న పరిస్థితులు అభివృద్ధి పనులలో ఊర మాస్ వలె కనిపిస్తుందని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కాలనీలో షాద్నగర్ వెళ్లే దారిలో బ్రిడ్జి కింద పలువురు వ్యర్థ పదార్థాలు వేస్తూ, చెత్తా చెదారంతో నిండి మురుగు కంపు వాసన తో, విపరీతమైన దోమలు, ఈగలతో కాలనీవాసుల కష్టాలు వర్ణనాతీతం అని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మన గ్రోమోర్ ప్రక్కన అటు ఇటు ఉన్న దారిలో సీసీ రోడ్లు లేక వాహనదారులకు, బాటసారులకు, ఇబ్బందిగా మారి వాహనదారులు పలుసార్లు కింద పడిన సందర్భాలు చాలా ఉన్నాయి. కావున అక్కడ సిసి రోడ్లు వేసి బాగు చేయాలని కాలనీలో ఉన్న సమస్యలను తీర్చాలని మున్సిపల్ చైర్మన్ ను మరియు మున్సిపల్ కమిషనర్ను అలాగే వార్డు కౌన్సిలర్ ప్రత్యేక చొరవ తీసుకొని ఈ వార్డును అభివృద్ధి చేసి ప్రజలకు ఉన్న ఇబ్బందులను తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలను,ఇచ్చిన అనేక హామీలను వెంటనే నెరవేర్చాలి

- బిజెపి మండల శాఖ డిమాండ్



**మిడ్జిల్, మార్చి 16, (నేటి దర్శిని ప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, మిడ్జిల్ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇవ్వడం జరిగింది.కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు. ముఖ్యంగా యువతకు జాబ్ క్యాలెండర్,నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు ఇప్పటికీ అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. మండలంలో రైతులు తీవ్రమైన ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా సమయానికి అందకపోవడంతో రైతులు పెట్టుబడుల కోసం అప్పులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.అలాగే వృద్ధాప్య, వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు అర్హులైన లబ్ధిదారులకు అందడంలేదు. మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు, వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదు. అర్హులైన అభ్యర్థులందరి దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని కోరుతున్నాము.పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని మనవి చేస్తున్నాము.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సుల్లో ప్రజలు దరఖాస్తులు సమర్పించినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు, ఆ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాము.గ్రామాల్లో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పారిశుద్ధ్య నిర్వహణ, మౌలిక సదుపాయాలు మరియు వీధి దీపాలు వంటి ప్రాథమిక సదుపాయాలు సరైన విధంగా అందడం లేదు. ఈ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలి.అలాగే నివాస, ఆదాయ మరియు కుల ధృవీకరణ పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. అనేక ప్రభుత్వ పథకాలకు ఈ పత్రాలే ప్రామాణికం కావడంతో నిర్ణీత సమయంలో ధృవీకరణ పత్రాలను జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలి.అందువల్ల పై సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించి మండల పరిధిలోని ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిప్యూటీ తాసిల్దార్ రవికాంత్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువ మోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు నరేందర్,మండల ప్రధాన కార్యదర్శి వాసుదేవ్, శేఖర్, దామోదర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు ఆంజనేయులు, కావాలి నరేష్, నారాయణ, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## జాంబవంత్ యువజన సంఘం భవన నిర్మాణ పనులను పరిశీలించిన కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, మార్చి16 (నేటి దర్శిని):** హయత్ నగర్ పాత గ్రామంలోని తోట్ల బస్తీలో దాదాపు రూ.30 లక్షల వ్యయంతో నిర్మించబడుతున్న జాంబవంత్ యువజన సంఘం భవన నిర్మాణానికి తన హయాంలో నిధులు మంజూరు కావడంతో, నేడు స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, యువత సామాజిక కార్యక్రమాలు, సమావేశాలు మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. సమాజ అభివృద్ధిలో యువత ముందుండాలని, సంఘం కార్యకలాపాల ద్వారా సమాజంలో ఐక్యతను పెంపొందించాలని సూచించారు. అలాగే భవన నిర్మాణ పనులు నాణ్యతగా, త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, స్థానికులు నాగరాజ్, బీజేపీ నాయకులు ఆకుల అరుణ్, డివిజన్ బీజేవైఎం మాజీ అధ్యక్షులు ఎర్ర ప్రేమ్, జాంబవంత్ యువజన సంఘం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు అండగా హెరిటేజ్ డైరీ..

- హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో పాడి రైతుల అవగాహన సదస్సు







**మిడ్జిల్, మార్చి16, (నేటి దర్శిని ప్రతినిధి):** మిడ్జిల్ మండల కేంద్రంలో పాడి రైతులకు అవగాహన సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిథి హైదరాబాద్ రీజియన్ హెడ్ నర్సింగ్ రావు మరియు ఏరియా మేనేజర్స్ భాష, అనుపమ పాల్గొనడం జరిగింది . హెరిటేజ్ డైరీ తలకొండపల్లి చిల్లింగ్ కేంద్రం పరిది మిడ్జిల్ గ్రామంలో హెరిటేజ్ డైరీ హైదరాబాద్ రీజియన్ హెడ్ నర్సింగ్ రావు మాట్లాడుతూ..హెరిటేజ్ డైరీ లో పాలు పోసే ప్రతీ పాడి రైతులకు 6 నెలల బోనస్ ను రిలీజ్ చేస్తున్నమని చెప్పారు.జరిగింది. అలాగే పాలు పోసుపోసే ప్రతి ఒక్క పాడి రైతులకు బోనస్ అందించడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. అలాగే హెరిటేజ్ డైరీ లో పాడి రైతులకు సబ్సిడీ ద్వారా సమీకృత దాన, మరియు కాల్సియం, మినరల్స్, నట్టల ట్యాబ్లెట్లు, అదేవిధంగా ఉచిత పశువైద్య శిబిరాలు, సబ్సిడీ ద్వారా AI అందిస్తున్నామని చెప్పారు.అలాగే హెరిటేజ్ డైరీ లో పాలు పాసే ప్రతి పాడి రైతులకు 2- లక్షల ఉచిత ప్రమాద బీమా సౌకర్యం అందిస్తున్నట్లు చెప్పారు.అలాగే పాడి పశువులకు సబ్సిడీ ద్వారా బీమా సౌకర్యం, మరియు, పాడి పశువులు కొనుగోలు కొరకు పాడిరైతులకు ఆవుల కొనుగోలు లోన్స్ కూడా అందిస్తున్నామని చెప్పారు .. అలాగే హెరిటేజ్ డైరీ లో నేరుగా పాడి రైతుల అకౌంట్ అందుబాటు కూడా ఉందని చెప్పారు..కావున హెరిటేజ్ డైరీ లో పాలు పోసే రైతులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనీ కోరారు...ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్స్ ఇమాం భాష, అనుపమ, హెరిటేజ్ డైరీ ప్లాంట్ మేనేజర్ స్వామి గౌడ్, సూపర్వైజర్ శివ, డాక్టర్ ప్రభాకర్ , పాల సేకారణ ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, చిన్న శ్రీనివాస్ రెడ్డి మిడ్జిల్ గ్రామ పాడి రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో ప్రజావాణి

- కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్




**కొత్తపేట, మార్చి16 (నేటి దర్శిని):** సరూర్‌నగర్ సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ డిప్యూటీ కమిషనర్ భువనగిరి శ్రీనివాసరావుని కలుసుకుని కొత్తపేట డివిజన్‌కు సంబంధించిన పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.మూసీ పరివాహక ప్రాంతంలో దోమల సమస్య,మూసీ నది వద్ద భారీగా గుఱ్ఱపు డెక్కా (నీటిలో పెరిగే మొక్కలు) పెరిగిపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు. వెంటనే గుఱ్ఱపు డెక్కాను తొలగించి దోమల నివారణకై డ్రోన్ స్ప్రే నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై డిప్యూటీ కమిషనర్ తక్షణమే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గాయత్రీపురం నుండి ఎస్‌ఆర్‌ఎల్ కాలనీ వరకు రహదారి సమస్య,గాయత్రీపురం నుండి ఎస్‌ఆర్‌ఎల్ కాలనీ వరకు స్టార్మ్ వాటర్ డ్రెయిన్ పనులు దాదాపు పూర్తయ్యాయి. అయితే ఆ పనుల కారణంగా రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. దీనివల్ల ప్రజలు నడవడానికి, వాహనాలు నడపడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో కొత్త సిసి రోడ్లు మంజూరు చేయాలని, గతంలోనే కమిషనర్ హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరారు.కోటి రూపాయల కార్పొరేటర్ ఫండ్స్ పనులు ప్రారంభం చేయాలి.ఇప్పటికే మంజూరైన రూ.1 కోటి కార్పొరేటర్ ఫండ్స్‌తో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు ఇప్పటికీ ప్రారంభం కాలేదని తెలిపారు. ఆ పనులను వీలైనంత త్వరగా ప్రారంభించాలని డిప్యూటీ కమిషనర్ గారిని కోరారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు ఆ యొక్క పనులను వెంటనే ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశాలు జారీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్, జిల్లా నాయకులు వగ్గుల సుందర్ నారాయణ, అశ్విన్ సింగ్, తిరుమల కొత్తపేట ప్రాంత వాస్తవ్యులు కొమ్ము యాదగిరి పలు విభాగాల జిహెచ్ఎంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## మరికొన్నాళ్లు వంటగ్యాస్ సంక్షోభం




దేశంలో గ్యాస్ కోసం ప్రజలు నానా అగచాట్లు పడుతున్నారు. కమర్షిల్ గ్యాస్ అస్సలు లభించడం లేదు. దీంతో హోట్ పరిశ్రమ కుదేలయ్యింది. దేశవ్యాప్తంగా హోటళ్లు మూతపడ్డాయి. కార్మికులు రోడ్డున పడ్డారు. తిరిగి క ట్టెల పొయ్యిలను ఆశ్రయిస్తున్నారు. తీవ్ర కాలుష్యంతో ఢిల్లీలో కట్లె పొయ్యిలను అనుమతించని ప్రభుత్వం తిరిగి అక్కడ కట్టెల పొయ్యిలకు అనుమతించింది. దీంతో గ్యాస్ సంక్షోభం ఎంత తీవ్రంగా ఉందో తెలుసుకోవచ్చు. దీనికి ఎవరిని నిందించి కూడా ప్రయోజనం లేదు. ఉన్న గ్యాస్‌ను సరఫరా చేస్తున్నారు. పానిక్ బుకింగ్స్ వల్ల చాలామందికి ఇబ్బంది ఎదురవుతోంది. అలాగే సిలిండర్లను బ్లాక్‌లో అమ్ముకుం టున్నారు. దీనికి ముందుగా చెక్ పెట్టాలి. గ్యాస్ సరఫరాలపై విజిలెన్స్ నిఘా పెట్టాలి. నల్లబజారుకు తరలకుండా చూడాలి. అలాగే హోటల్ పరిశ్రమను ఆదుకునే ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. ఈ క్రమంలో రెండు ఇంధన నౌకలు హార్మూజ్ జలసంధి దాటి భారత్ చేరుకున్నాయి. ఇది కొంత ఊరటనిచ్చే అంశం. పర్షియన్ గల్ఫ్ నుంచి బయటకు వెళ్లే ఏకైక సముద్ర మార్గమైన హోర్ముజ్ జలసంధిని మూసివేస్తు న్నట్లు ఇరాన్ ప్రకటించింది. జలసంధి నిండా వందలాది ట్యాంకర్లు నిలిచిపోయినట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో బ్రెంట్ క్రూడ్ చమురు ధర యుద్ధానికి ముందు బ్యారెల్‌కు 65 అమెరికన్ డాలర్లుగా ఉండగా, ఇప్పుడది వంద డాలర్లకు పెరిగింది. ఇదే పరిస్థితులు కొనసాగితే రానున్న రోజుల్లో ధర మరింతగా పెరగడం ఖాయమన్న విశ్లేషణలు వస్తున్నాయి. ఇరాన్‌కు సమీపంలోని 33 కిలోమీటర్ల వెడల్పు ఉన్న ఈ జలసంధి ద్వారానే ప్రపంచ చమురు, సహజ వాయువు సరఫరాలో దాదాపు ఐదవ వంతు సాగుతుంది. మన దేశం రోజుకు సగటున 40 లక్షల బ్యారెళ్ల చమురు దిగుమతి చేసుకుంటూ ఉండగా, అందులో 55 శాతం దీని ద్వారానే వస్తోంది. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ చేస్తున్న దాడితో మన దేశానికి తీవ్రమైన ఇంధన సంక్షోభం తప్పదన్న భయాలు వ్యక్తమవుతున్నాయి. అమెరికా స్థావరాలను లక్ష్యంగా చేసుకుంటూ ఇరాన్ చేస్తున్న ప్రతీకార దాడులతో పశ్చిమ ఆసియా అంతా యుద్ధ మేఘాలు విస్తరిస్తున్నాయి. అమెరికా ఇరాన్‌పై చేసిన దాడి 16వ రోజుకు చేరుకుంది. ప్రతి బ్యారెల్ చమురు ధరలో ఒక డాలర్ పెరుగుదల చోటుచేసుకున్నా, భారత్‌పై సంవత్సరానికి 200 కోట్ల రూపాయల అదనపు దిగుమతి భారం పడుతుందని అంచనా! అధికారిక సమాచారం ప్రకారం 2024-25లో చమురు దిగుమతుల కోసం మన దేశం సుమారుగా 11.5 లక్షల కోట్ల రూపాయల (137 బిలియన్ డాలర్లు)ను ఖర్చు చేసింది. ఏకపక్షంగా యుద్ధానికి కాలుదువ్విన అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ 'ప్రస్తుతం నాలుగు నుండి ఐదు వారాలు' కొనసాగవచ్చని చెబుతున్నారు. ఇరాన్ ప్రతిఘటన తీరును గమనిస్తున్న పరిశీలకులు యుద్ధం అంతకన్నా ఎక్కువ రోజులే సాగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో అనివార్యంగా పెరిగే దిగుమతి ఖర్చుల వల్ల విదేశీ లోటు పెరిగి వాణిజ్య సమతుల్యతను దెబ్బతీస్తుందని, రూపాయిపై ఒత్తిడి పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు రూపాయి విలువ గణనీయంగా పడిపోయింది. యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి దేశీయ ట్రేడ్ సూచికలు పతనోన్ముఖానే వున్నాయి. మరోవైపు మన దేశం వద్ద ఉన్న చమురు నిల్వలు మరో 40-45 రోజుల వినియోగానికి మాత్రమే సరిపోతాయంటూ వస్తున్న వార్తలు పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. మనకు పొరుగునే ఉన్న చైనా వద్ద దాదాపు ఆరునెలలకు సరిపడే నిల్వలు ఉండటం అక్కడి పాలకుల ముందు చూపునకు నిదర్శనం. రష్యా నుండి దిగుమతులుతగ్గాయి. ఇప్పుడు ఇరాన్‌పై అమెరికా చేసిన దాడి, హోర్ముజ్ జలసంధి మూసివేతతో మన దేశ ఇంధన భద్రత ప్రశ్నార్థకంగా మారినప్పటికీ ఇరాన్ భారత్ పట్ల అనుకూలత ప్రదర్శించింది. 40 రోజులకు సరిపడే నిల్వలు ఉన్నాయని చెబుతున్నప్పటికీ యుద్ధ తీవ్రత కొనసాగితే పెట్రో ధరలు పెరగక తప్పవన్న ఆందోళన వినియోగదారుల్లో వ్యక్తమవుతోంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగితే దాని ప్రభావంతో నిత్యావసర వస్తువులతో పాటు, అన్ని రకాల వినియోగ సరుకుల మీద ఉంటుందన్న విషయం ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అదే జరిగితే, దేశ వ్యాప్తంగా సామాన్యుల కష్టాలు మరింత పెరగుతాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ఇంధన సంక్షోభాలను ఎదుర్కొనేందుకు చమురు సరఫరా వనరులను విస్తరించేందుకు కేంద్రం తక్షణం చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా హోటల్ పరిశ్రమలను ఆదుకోవాల్సి ఉంది. అయితే పశ్చిమాసియాలో జరుగుతున్న యుద్ధం కారణంగా దేశంలో వంటగ్యాస్‌కు డిమాండ్ అమాంతం పెరిగిందని కేంద్రప్రభుత్వం అంగీకరించింది. అయినప్పటికీ వంట గ్యాస్ పంపిణీలో ఇబ్బంది లేదని భరోసా ఇచ్చింది. దేశీయంగా వంట గ్యాస్ ఉత్పత్తి 30శాతం మేర పెంచినట్లు తెలిపింది. వాణిజ్య సిలిండర్ల కొరత ఉండడంతో హోటళ్లు, ఆహార పరిశ్రమ ఇబ్బందులు పడుతోందని అంగీకరించారు. అందువల్ల వాణిజ్య సిలిండర్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించామని చెప్పారు. ప్రాధాన్య క్రమంలో అవి పంపిణీ చేస్తాయని తెలిపారు. ఆస్పత్రులు, విద్యా సంస్థలకు వంట గ్యాస్‌ను అందజేస్తామని ప్రకటించారు. ఇక, ఇళ్లకు పైపుల ద్వారా సరఫరా అయ్యే పైప్డ్ న్యాచురల్ గ్యాస్ (పీఎన్‌జీ), వాహనాలకు వినియోగించే కంప్రెస్డ్ న్యాచురల్ గ్యాస్ (సీఎన్‌జీ)ల సరఫరాకు ఎలాంటి అంతరాయాలు లేవని తెలిపింది. పీఎన్‌జీ కనెక్షన్ ఉన్న వారికి గ్యాస్ సిలిండర్‌ను రద్దు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తంగా ఈ సంక్షోభం ఇంకెంతకాలం అన్నది యుద్ధ తీవ్రతను బట్టి మాత్రమే మారుతుందన్నది నిజం.

# మొజ్తాబా ఖమేనీకి మాస్కోలో చికిత్స..

## ఖర్గ్ దీవికి అమెరికా సైనిక బలగాలు !



**మాస్కో : మార్చి 16 (నేటి దర్శిని):** ఇరాన్ సుప్రీం నేతగా మొజ్తాబా ఖమేనీ ఎన్నికైన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 28వ తేదీన అమెరికా-ఇజ్రాయెల్ దళాలు జరిపిన దాడిలో సుప్రీం నేత అయతుల్లా అలీ ఖమేనీ మృతిచెందిన నేపథ్యంలో కొత్త నేతను ఎన్నుకున్నారు. అలీ ఖమేనీ కుమారుడైన మొజ్తాబా ఆ రోజు జరిగిన దాడిలో గాయపడినట్లు తెలిసిందే. అయితే మొజ్తాబాకు ప్రస్తుతం రష్యా రాజధాని మాస్కోలో వైద్య చికిత్స జరుగుతున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కువైట్ మీడియాలో దీనికి సంబంధించిన వార్తలు వెలుబడ్డాయి. ఇరాన్ సుప్రీం నేత మొజ్తాబా ఖమేనీ చికిత్స కోసం మాస్కో చేరుకున్నట్లు కువైట్ మీడియా వెల్లడించింది. అయితే క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఈ వార్తలపై ఎటువంటి కన్ఫర్మేషన్ కానీ ఖండన కానీ చేయలేదు. ఇలాంటి వార్తలపై తాము ఎప్పుడూ కామెంట్ చేయబోమని ఆయన అన్నారు. తమ వైమానిక దాడిలో మొజ్తాబాకు గాయాలయ్యాయని కొన్ని రోజుల క్రితం అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్‌సేత్ పేర్కొన్న విషయం తెలిసిందే.మరో వైపు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ .. తమ సైనిక బలగాలను ఖర్గ్ దీవికి పంపే ఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. రెండు రోజుల క్రితం ఖర్గ్ దీవిలో ఉన్న ఇరానీ మిలిటరీ కేంద్రాలను అమెరికా వైమానిక దళాలు ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. ఇరాన్ చమురు సరఫరాకు కీలకమైన టర్మినల్‌గా ఖర్గ్ దీవి వ్యవహరిస్తోంది. అయితే ఆ దేశాన్ని ఆర్థికంగా దెబ్బతీయాలన్న ఉద్దేశంతో ఆ దీవిపై దాడి చేశారు. ఆ దీవి నుంచి ఇరాన్ సుమారు 90 శాతం ఇంధనాన్ని ఎగుమతి చేస్తుంది. ఒకవేళ ఖర్గ్ దీవికి అమెరికా తన బలగాలను పంపిస్తే, అప్పుడు గల్ఫ్ పరిస్థితులు మరింత భీకరంగా మారే అవకాశాలు ఉన్నాయి. ఆ ఎత్తుగడలను ఎదుర్కొనేందుకు ఇరాన్ మరింత విస్తృతంగా అమెరికాకు సంబంధం ఉన్న ఆయిల్ కంపెనీలపై దాడి చేసే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# అశోకా యూనివర్శిటీ ప్రొఫెసర్‌పై క్రిమినల్ చర్యలు రద్దు



**న్యూఢిల్లీ మార్చి 16 (నేటి దర్శిని):** అశోకా యూనివర్శిటీ ప్రొఫెసర్ అలీఖాన్‌పై క్రిమినల్ చర్యలను సుప్రీంకోర్టు సోమవారం రద్దు చేసింది. ఆపరేషన్ సిందూర్‌పై సోషల్‌మీడియా పోస్ట్‌లకు సంబంధించి ప్రొఫెసర్‌పై విచారణకు అనుమతి నిరాకరించినట్లు హర్యానా ప్రభుత్వం తెలిపింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఒక్కసారి ఉదారతతో హర్యానా ప్రభుత్వాన్ని అనుమతి నిరాకరించాలని గతంలో ఆదేశించిన సంగతి తెలిసిందే. ధర్మాసనం సూచనను ఆమోదించామని హర్యానా ప్రభుత్వం తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు కోర్టుకు తెలిపారు. ప్రొఫెసర్‌అలీఖాన్ భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించాలని కోరారు. "కొన్ని సార్లు పరిస్థితి సున్నితంగా ఉంటుందని, మనం జాగ్రత్తగా వ్యవహరించాలి" అని సిజెఐ జస్టిస్ సూర్యకాంత్ అలీఖాన్ తరపున హాజరైన సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ్ లూత్రా, నిజామ్ పాషాలకు సిజెఐ సూచించారు.

ఆపరేషన్ సిందూర్‌పై అలీఖాన్ పోస్ట్‌లు దేశ సార్వభౌమత్వాన్ని, సమగ్రతను ప్రమాదంలో పడేశాయంటూ గతేడాది మే18న హర్యానా పోలీసులు ఆయనను అరెస్ట్ చేశారు. మహిళా కమిషన్ రాష్ట్ర విభాగం చైర్‌పర్సన్ రేణుభాటియా, సొనిపేట్ జిల్లాలోని గ్రామ సర్పంచ్ ఫిర్యాదుల మేరకు అలీఖాన్‌పై రెండు ఎఫ్‌ఐఆర్‌లు నమోదు చేశారు.


# ఇరాన్‌పై వ్యూహాత్మకంగా దాడి చేశాం

## ఇజ్రాయిల్ రాయబారి రూవెన్



**న్యూఢిల్లీ మార్చి 16 (నేటి దర్శిని):** ఇరాన్‌పై వ్యూహాత్మకంగా దాడి చేశామని, తమ లక్ష్యాలు దృఢంగా ఉన్నాయని ఇజ్రాయిల్ రాయబారి రూవెన్ అజార్ ధృవీకరించారు. సోమవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ.. 'వారి సైనిక స్థావరాలపై దాడికి సంబంధించి ఎలాంటి మార్పు లేదు' అని ఆయన అన్నారు. మేము మూడు లక్ష్యాలతో దాడులు చేశాం. మొదటిది న్యూక్లియర్, ఆ తర్వాత బాలిస్టిక్ క్షిపణి, ఇరాన్ లోపల అణు శక్తి సామర్థ్యాలను తగ్గించడం వంటి మూడు లక్ష్యాలతో ఇరాన్‌పై దాడి చేశాము. వీటిపై ఎలాంటి మార్పు లేదు అని రూవెన్ అజార్ తెలిపారు. అయితే అమెరికా-ఇజ్రాయిల్ దాడికి ఇరాన్ సైన్యం కచ్చితంగా ఎదురుదాడికి దిగుతుందని తాము ఊహించామని ఆయన అన్నారు. జూన్‌లో దాడి చేసినప్పుడు ఇరాన్ సామర్థ్యాలను తగ్గించినట్లు ఆయన చెప్పుకొచ్చారు. అయితే ప్రతిదాడిగా ఇప్పుడు ఇరాన్ 12 దేశాలపై దాడి తీవ్రతరం చేయడం పూర్తిగా బాధ్యతారాహిత్యమని రూవెన్ అజార్ చెప్పారు.

# 250 ఉక్రెయిన్ డ్రోన్‌లను కూల్చివేసిన రష్యా వైమానిక దళాలు



**మాస్కో మార్చి 16 (నేటి దర్శిని):** రాజధాని మాస్కోను లక్ష్యంగా చేసుకుని ప్రయోగించిన 250 ఉక్రెయిన్ డ్రోన్‌లను వైమానిక రక్షణ దళాలు అడ్డుకున్నాయని రష్యా సోమవారం తెలిపింది. వారాంతంలో మాస్కోపై ప్రయోగించిన 250 డ్రోన్‌లను వైమానిక దళాలు కూల్చివేశాయని మాస్కో మేయర్ సెర్గీ సోబ్యానిన్ పేర్కొన్నారు. సోమవారం కొన్ని ప్రధాన విమానాశ్రయాలు కార్యకలాపాలను రద్దు చేయడంతో మేయర్ ఈ ప్రకటన విడుదల చేశారు. మాస్కోను సమీపిస్తున్న మొత్తం 159 డ్రోన్‌లను భద్రతాదళాలు కూల్చివేశాయని అన్నారు. 'రక్షణశాఖలోని వైమానిక విభాగం వృత్తిపరమైన విధికి మరియు అంకితభావానికి ధన్యవాదాలు' అని మేయర్ ఒకపోస్ట్‌లో తెలిపారు.

వైమానిక భద్రత దృష్ట్యా రాజధానిలోని డొమోడెడెవో మరియు జుకోవ్స్కీ విమానాశ్రయాలు కార్యకలాపాలను పరిమితం చేశాయని స్థానికమీడియా తెలిపింది. ప్రయాణికులు విమానాల షెడ్యూల్స్‌ను తనిఖీ చేసుకోవాలని సూచించింది. మరో విమానాశ్రయం వ్నుకోవో కూడా కార్యకలాపాలను రద్దు చేసింది.

# పశ్చిమ బెంగాల్‌లో ఇడి దాడులు

## అక్రమ కాల్ సెంటర్ కేసు




**కోల్‌కతా మార్చి 16 (నేటి దర్శిని):** సోమవారం అక్రమ కాల్ సెంటర్ కార్యకలాపాలపై దర్యాప్తులో భాగంగా పశ్చిమ బెంగాల్లో సోమవారం ఇడి (ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) అధికారులు సోమవారం పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు.. సిలిగురి, హౌరా, బిధాన్ నగర్, దుర్గాపూర్‌లలో ఉన్న దాదాపు పది కాల్ సెంటర్లపై సోదాలు నిర్వహించినట్లు ఇడి అధికారులు తెలిపారు. పశ్చిమబెంగాల్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నందున ఈ ఇడి దాడులు జరగడం గమనార్హం. ఎన్నికల వేళ పలు రాజీయ పార్టీలకు నిధులకు సంబంధించా? లేక ఎన్నికల ప్రక్రియలో చొరవగా పాల్గొనడం దాని గురించి ఇడి దాడులకు పాల్పడిందా అనే దానిపై స్పష్టత లేదు.

# బలమైన సాక్ష్యాధారాలతో నిందితులకు శిక్షలు

- కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపిన జిల్లా ఎస్పీడీ. జానకి ఐపిఎస్





**మిడ్జిల్, మార్చి 16, (నేటి దర్శిని మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో):** ఇటీవల మూడు పోక్సో కేసులు, ఒక రాబరీ కేసు మరియు ఒక అత్యాచార (రేప్) కేసులో నిందితులకు కోర్టు ద్వారా కఠిన శిక్షలు విధింపజేయడంలో కీలక పాత్ర పోషించిన అధికారులు మరియు పోలీస్ సిబ్బందిని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయం ఛాంబర్‌లో శాలువా కప్పి ప్రశంసా పత్రాలతో సన్మానించారు. ఈ కేసుల విచారణలో భాగంగా మూడు పోక్సో కేసుల్లో ఒక కేసులో నిందితుడికి జీవిత ఖైదు (లైఫ్ ఇంప్రిజన్‌మెంట్) కఠిన కారాగార శిక్ష, మరో కేసులో 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, మరొక కేసులో ఒక సంవత్సరం జైలు శిక్ష విధించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్, కిరణ్ కుమార్ రెడ్డి, స్పెషల్ పీపీ ఎం.జాన్, అసిస్టెంట్ పీపీ శ్రీమతి విశ్వరేఖలను ఎస్పీ సన్మానించారు. అలాగే కేసుల దర్యాప్తులో కృషి చేసిన పోలీస్ సిబ్బంది అయిన ఏఎస్ఐలు బాలకృష్ణ, నర్సిములు, హెడ్ కానిస్టేబుల్ రాములు, పిసీలు కృష్ణ, రహీం, శంకర్, యాదయ్య, రాజేశ్వర్, నర్సింలు, విజయకుమార్ మరియు హోంగార్డ్ నరసింహులులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపిఎస్ మాట్లాడుతూ, కేసుల దర్యాప్తులో పోలీస్ అధికారులు సేకరించిన బలమైన సాక్ష్యాధారాలు మరియు న్యాయశాఖ అధికారుల సమర్థమైన వాదనల వల్ల నిందితులకు కఠిన శిక్షలు పడడం సాధ్యమైందని తెలిపారు. బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ మరియు న్యాయశాఖలు సమన్వయంతో పనిచేయడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎన్‌బి రత్నం, డీసీఆర్‌బీ డీఎస్పీ డి. రమణారెడ్డి, డీసీఆర్‌బీ ఇన్స్పెక్టర్ నర్సింలు, పోలీసు న్యాయ సలహాదారు విశ్వేశ్వర్, మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రంగానాయకుల గుట్ట సీసీ రోడ్ల పనులను పరిశీలించిన కళ్లెం నవజీవన్ రెడ్డి



**హయత్ నగర్, మార్చి16 (నేటి దర్శిని):** హయత్ నగర్ డివిజన్‌లోని రంగనాయకుల గుట్ట కాలనీలో జరుగుతున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పరిశీలించారు. కాలనీలోని పలు వీధుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్న నేపథ్యంలో అక్కడికి వెళ్లి పనుల పురోగతిని పరిశీలించి, పనుల నాణ్యతపై అధికారులతో మరియు కాంట్రాక్టర్లతో చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాలనీలో ప్రజలు చాలా కాలంగా ఎదుర్కొంటున్న రహదారి సమస్యలను దృష్టిలో పెట్టుకొని ఈ సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలంలో బురద, నీటి నిల్వల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించాలనే ఉద్దేశంతో సీసీ రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని అన్నారు. రోడ్ల నిర్మాణం పూర్తయిన తర్వాత కాలనీలో రాకపోకలు మరింత సౌకర్యవంతంగా మారుతాయని, విద్యార్థులు, వృద్ధులు మరియు మహిళలకు ప్రయాణంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. పనులు నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు సూచించారు. అదేవిధంగా కాలనీ అభివృద్ధి కోసం అవసరమైన ఇతర మౌలిక వసతులు కూడా దశలవారీగా అభివృద్ధి చేయాలని కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కట్టుబడి ఉంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, నాయకులు కుమార్, ఆకుల అరుణ్, బీజేవైఎం డివిజన్ మాజీ అధ్యక్షులు ఎర్ర ప్రేమ్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.


## శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ, మార్చి 16 (నేటి దర్శిని):** మిర్యాలగూడ మండలం యాదగిరిపల్లి, కాల్వపల్లి గ్రామాలలో సోమవారం నిర్వహించిన శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్థులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. కార్యక్రమంలో సర్పంచులు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు తదితరులు హాజరై జాతర మహోత్సవాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ రైల్వే సమస్యలపై లోక్‌సభలో గళమెత్తిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

- స్థానిక యువతకు కాజీపేట రైల్వే మ్యాన్‌ఫ్యాక్చరింగ్ యూనిట్‌లో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి
- కాజీపేట జంక్షన్‌లో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గించే చర్యలను కేంద్రం వెంటనే చేపట్టాలి
- కాజీపేటలో ప్రతిపాదిత రైల్ అండర్, రైల్ టన్నెల్ ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలి
- ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న కాజీపేట రైల్వే తయారీ యూనిట్ ను తక్షణమే ప్రారంభించాలి
- కాజీపేటను రైల్వే జోన్ ఏర్పాటు చేయాలి
- హైస్పీడ్ రైలు ప్రాజెక్టులకు స్పష్టమైన టైమ్‌లైన్ ప్రకటించి పనులు వేగవంతం చేయాలి



**ఉమ్మడి వరంగల్, మార్చి 16 (నేటి దర్శిని బ్యూరో):** తెలంగాణ రాష్ట్ర రైల్వే మౌలిక వసతుల అభివృద్ధిపై లోక్‌సభలో వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య బలంగా స్వరం వినిపించారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రైల్వే మంత్రిత్వ శాఖ డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌పై జరిగిన చర్చలో ఎంపీ పాల్గొని తెలంగాణకు సంబంధించిన పలు కీలక అంశాలను ప్రస్తావించారు. దేశ ఆర్థికాభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం ఐటీ, ఔషధ పరిశ్రమలు, పారిశ్రామిక రంగాల్లో వేగంగా ఎదుగుతున్నప్పటికీ రాష్ట్రంలోని రైల్వే మౌలిక వసతులు ఆ స్థాయిలో అభివృద్ధి చెందలేదని ఎంపీ పేర్కొన్నారు. దశాబ్దాల పోరాటాల ఊతంగా కార్యరూపం దాల్చుతున్న రైల్వే మాన్యు ఫాక్చరింగ్ యూనిట్ లో స్థానికులకు ఉపాధి ఉద్యోగావకాశాలు తప్పనిసరిగా కల్పించాలని ఈ దిశగా జరిగే అన్ని ప్రయత్నాలకు తాను నాయకత్వం వహిస్తానని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య స్పష్టం చేసారు. ప్రత్యేకంగా దేశంలోనే అత్యంత రద్దీగా మారిన కాజీపేట జంక్షన్‌ను డీకాంజెస్ట్ చేయడం అత్యవసరమని ఎంపీ తెలిపారు. ఈ నేపథ్యంలో కాజీపేటలో ప్రతిపాదిత రైల్ అండర్ రైల్ టన్నెల్ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీ డిమాండ్ చేశారు. అలాగే ఎన్నాళ్లుగానో పెండింగ్‌లో ఉన్న కాజీపేట రైల్వే తయారీ యూనిట్‌ను తక్షణమే ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా పరిపాలనా సౌలభ్యం కోసం కాజీపేట కేంద్రంగా కొత్త రైల్వే జోన్ లేదా బలమైన సబ్ జోన్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. హైదరాబాద్‌ను చెన్నై, బెంగళూరు, పుణే నగరాలతో అనుసంధానించే హైస్పీడ్ రైల్వే కారిడార్ల ప్రకటనను స్వాగతించిన ఎంపీ డా. కడియం కావ్య, వాటి అమలు కోసం స్పష్టమైన టైమ్‌లైన్ ప్రకటించి పనులు వేగవంతం చేయాలని కోరారు. తెలంగాణలో వెనుకబడిన గిరిజన ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ మెరుగుపర్చేందుకు ట్రాక్ విస్తరణ పనులను వేగవంతం చేయాలని కూడా ఎంపీ కేంద్ర ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధి దృష్ట్యా ఈ ప్రాజెక్టులు అత్యంత కీలకమని ఎంపీ డా. కడియం కావ్య తెలిపారు.

# మోడీ ప్రభుత్వం వైఫల్యంతోనే చమురు సంక్షోభం:సిపిఐ

- పెంచిన గ్యాస్, పెట్రోల్ ధరలను కేంద్రం నియంత్రించాలి
- సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి
- సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా




**కొండమల్లేపల్లి, మార్చి 16( నేటి దర్శిని):** కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వైఫల్యంతోనే దేశంలో చమురు సంక్షోభం నెలకొందని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి విమర్శించారు. సోమవారం గ్యాస్, పెట్రోల్ ధరలను తగ్గించాలని, చమురు సంక్షోభాన్ని నివారించాలని యుద్ధాన్ని ఆపాలని డిమాండ్ చేస్తూ కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నేడు నెలకొన్న ఈ సంక్షోభం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న దూరదృష్టి లేని విధానాలు, తప్పుడు ప్రాధాన్యతల యొక్క ప్రత్యక్ష ఫలితం అన్నారు. ప్రభుత్వం తన విదేశాంగ విధాన ఎంపికల పరిణామాలను, భారతదేశ ఇంధన భద్రత, సరఫరాపై వాటి ప్రభావాన్ని అంచనా వేయడంలో విఫలమైందన్నారు. వినియోగదారులను రక్షించడానికి బదులుగా, ఆ భారాన్ని పూర్తిగా ప్రజలపై పడేలా చేసిందని, ఈ వైఫల్యాల పరిణామాలను ఎదుర్కోలేక, ప్రధానమంత్రి ఉపశమనం కల్పించడం కంటే ప్రతిపక్షంపై దాడి చేయడంలో బిజీగా ఉన్నారని అన్నారు. ఎల్పీజీ ధరల పెరుగుదలను, లక్షలాది మంది సాధారణ కుటుంబాలను ఇబ్బందుల్లోకి నెట్టి పెరుగుతున్న సరఫరా కొరతను భారత కమ్యూనిస్ట్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. గృహ సిలిండర్లపై రూ. 60, వాణిజ్య సిలిండర్లపై రూ. 115 పెరుగుదలతో పాటు అనేక ప్రాంతాలలో లభ్యత లేకపోవడంతో, వంట గ్యాస్ పొందడానికి ప్రజలు మండే ఎండలో పొడవైన క్యూలలో నిలబడవలసి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్పీజీ శ్రామిక కుటుంబాలకు ఒక ప్రాథమిక అవసరం అయినప్పటికీ మోడీ ప్రభుత్వ వైఫల్యంతో దానిని రోజువారీ పోరాటంగా మార్చిందన్నారు. వాణిజ్య సిలిండర్లపై ఆధారపడిన చిన్న తినుబండారాలు, టీ స్టాళ్లు, ధాబాలు, రెస్టారెంట్లపై కూడా దీని ప్రభావం తీవ్రంగా ఉందన్నారు. అలాగే అమెరికా సామ్రాజ్యవాద కాంక్షతోనే యుద్ధం కొనసాగుతుందని, యుద్ధాన్ని నివారించడానికి భారత్ తో సహా ప్రపంచ దేశాలు కృషి చేయాలని అన్నారు. భారత దేశం చమురు కొనుగోలు చేయడానికి అమెరికా సహా ఏ దేశం అనుమతి అవసరం లేదని, ఈ విషయంలో భారత దేశం సార్వభౌమాధికారాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రపంచ దేశాలపై అమెరికా పెత్తనం చేయాలని చూస్తుందని ఆరోపించారు . సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ యుద్ధం వల్ల ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరుగుతుందని దేశాల మధ్య అంతరాలు పెరుగుతాయని అన్నారు. ప్రపంచము శాంతి యుతంగా ఉండాలని యుద్ధాలు వద్దని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరల వలన పేద మధ్యతరగతి వర్గాల ప్రజల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర రెడ్డి సహాయ కార్యదర్శి పెరికేటి శేఖరాచారి పట్టణ కార్యదర్శి సోమ్లా నాయక్ మండల నాయకులు పన్నల శ్రీనివాస్ , కల్లు చరణ్ రెడ్డి, వీరస్వామి, ధర్మయ్య , వెంకటయ్య , యాదయ్య నగేష్ మధు ఏఐటీయూసీ మండల అధ్యక్షులు సోమ్లా నాయక్, ఎఐటియుసి మండల కార్యదర్శి ఆకులపల్లి వెంకటయ్య ,శంకర్, హథీరాం శ్రీను మోతిలాల్,పాల్గొన్నారు. అనంతరం ఎమ్మార్వో గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది

# స్త్రీల సాధికారతకు స్వయం ఉపాధి మార్గం

- రాష్ట్ర కాంగ్రెస్ యువ నాయకులు తుమ్మల యుగంధర్
- ఖమ్మంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు, సర్టిఫికెట్లు పంపిణీ



**ఖమ్మం, మార్చి16(నేటి దర్శిని):** స్త్రీలు సాధికారత సాధించి స్వయం ఉపాధితో తమ కాళ్ల మీద తాము నిలబడటం సమాజానికి ఎంతో అవసరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తనయుడు తుమ్మల యుగంధర్ అన్నారు. ఖమ్మం పట్టణంలోని యూపిహెచ్ కాలనీలో 'సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్' (సిడిఏ) ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ఉచిత కుట్టు మిషన్లు, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్లు అందజేసి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబంతో పాటు సమాజం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు తమ జీవితాలను మరింత స్థిరంగా మార్చుకునే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలతో నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లు అందించి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆలోచన ఉందని తుమ్మల యుగంధర్ తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలను సిడిఏ సంస్థ ముందుగా చేపట్టడం అభినందనీయమని నిర్వాహకులు సిడిఏ కార్యదర్శి రెవరెండ్ ఎనోష్ కుమార్ ను అభినందించారు. సమాజ సేవా కార్యక్రమాలు చేపడుతున్న సంస్థలకు తమ వంతు సహకారం అందించడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మహిళల అభివృద్ధి కోసం ఎటువంటి సహాయం కావాలన్నా తమవంతు సహకారం తప్పకుండా అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. స్వయం ఉపాధి శిక్షణ పొందిన మహిళలు కుట్టు మిషన్ల సహాయంతో ఆర్థికంగా ఎదిగి తమ కుటుంబాలకు ఆదారం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మరింత విస్తరించాలని సూచించారు. శిక్షణ పొందిన మహిళలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సిడిఏ కార్యదర్శి ఎనోష్ కుమార్, క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు తుంపాల కృష్ణమోహన్, టీఎన్జీవో గెజిటెడ్ ఖమ్మం టౌన్ అధ్యక్షులు ఇంజం కృష్ణార్జునరావు, కర్లకుంట దావీదు తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

- రామన్నపేట ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మార్చాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జహంగీర్
- ప్రారంభమైన సిపిఎం నిర్వహిక నిరాహార దీక్షలు




**రామన్నపేట, మార్చి16( నేటి దర్శిని):** ప్రభుత్వాసుపత్రిని వంద పడకలుగా మార్చి అసెంబ్లీ సమావేశాల్లో 40 కోట్లు నిధుల కేటాయించి పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండీ జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరవధిక నిరాహార దీక్షలు సోమవారం స్థానిక ప్రభుత్వాసుపత్రి గేటు ముందు ప్రారంభించడం జరిగింది. సిపిఎం మండల నాయకులు 8 మంది నిర్వహిక దీక్షలో కూర్చోగా వారికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎంపీ జహంగీర్ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు లేక అశోక్ రెడ్డి పూలమాలవేసి దీక్షలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ప్రభుత్వ ఆసుపత్రిలో కనీస మౌలిక వస్తు లేక ఈ ప్రాంత ప్రజలకు ప్రజా వైద్యం అందకుండా పోతుందని అత్యవసర పరిస్థితి వస్తే దూరప్రాంతాలకు పోవాల్సిన దుస్థితి ఏర్పడిందని నియోజకవర్గ కేంద్రంగా 8 మండలాల గ్రామాల ప్రజలకు 56 సంవత్సరాల నుండి వైద్య సేవలు అందించిన ప్రభుత్వ ఆసుపత్రి నేడు పరిమితమైన పాత భవనంలో ఎప్పుడు కోలుతుందో తెలియని ప్రమాద పంచుల్లో ఉందన్నారు. ఏరియా ఆసుపత్రి బోర్డు పెట్టి 10 సంవత్సరాలు గడుస్తున్న ఆచరణకు నోచుకోలేదని 50 పడకల కోసం అప్పటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి శిలాఫలకం వేసి మూడు సంవత్సరాలు గడుస్తున్న కనీసం నిధులు రాక దుర్భర పరిస్థితిలో ఉందని అన్నారు.ఈ ప్రభుత్వాసుపత్రి ప్రధమ చికిత్స, పోస్టుమార్టంలకే పరిమితమైంది తప్ప పేదలకు వైద్యం ఉండడం లేదని వాపోయారు ప్రతిరోజు 400 మంది అవుట్ పేషెంట్లు వైద్యం కోసం వస్తారని రోగుల సంఖ్యకు అనుగుణంగా డాక్టర్లు లేకపోవడంతో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని, ప్రాంత ప్రజలకు వైద్యం అందని ద్రాక్షలా మారింది అన్నారు. గర్భిణీ స్త్రీలకు కనీసం స్కానింగ్ లేకపోవడంతో ప్రతిసారి ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించాల్సి వస్తుందని ప్రసవాల సంఖ్య గణనీయంగా తగ్గిందని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రభుత్వ యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన స్పందించి ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో 40 కోట్ల రూపాయల నిధులు కేటాయించి వంద పడకల నూతన భవనం నిర్మించి కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలని ప్రభుత్వ ఆసుపత్రి పై స్పష్టమైన ప్రకటన చేసేదాకా నిరాహార దీక్షలకు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి పాల్గొన్నారు. నిరవదిక నిరాహార దీక్షలో కూర్చున్న నాయకులు సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జలల పెంటయ్య మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర నరసింహా చారి కందుల హనుమంతు మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు నాగటి ఉపేందర్ వేముల సైదులు చానకొండ రాము మొత్తం ఎనిమిది మంది ఉన్నారు. ఈ దీక్షలకు తెలుగుదేశం పార్టీ నాయకులు ఫజల్ బేగ్, నకిరేకంటి గణేష్,దండగుల రాములు,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి, గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గాజుల ఆంజనేయులుసంఘీభావం తెలిపారు.సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వనం ఉపేందర్, బల్గూరి అంజయ్య మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్,కల్లూరి నగేష్, జంపాల అండాలు మండల నాయకులు గన్నెబోయిన విజయభాస్కర్,నీల అయిలయ్య, ఎండీ రషీద్,గాదె నరేందర్, ఆవనగంటి నగేష్, బొడిగె రజిత, తొలుపునూరి శ్రీనివాస్,మేడి గణేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ కుమార్,శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్,తాళ్లపల్లి జితేందర్, పులిబిక్షం, గుండాల ప్రసాద్, గోగు లింగస్వామి, కొమ్ము అంజమ్మ, కూనూరు మల్లేశం,గన్నెబోయిన శ్రీనివాస్, ఆవనగంటి రవీందర్, పుట్టల ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 52 ఫిర్యాదులు

- త్వరితగతిన పరిష్కరించాలి: కలెక్టర్ నారాయణ రెడ్డి





**రంగారెడ్డి జిల్లా, మార్చి 16 (నేటి దర్శిని):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించిన ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యతనిస్తూ వాటిని సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తూ సమర్పించిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం సమర్పించిన దరఖాస్తులను అధికారులు జాగ్రత్తగా పరిశీలించి, తమ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా సమయానికి స్పందించి సమస్యలకు పరిష్కారం చూపాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఈ రోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 52 ఫిర్యాదులు అందాయి. వీటిలో రెవెన్యూ శాఖకు సంబంధించి 23, ఇతర శాఖలకు 29 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అందిన ఫిర్యాదులను వెంటనే సంబంధిత శాఖలకు పంపించి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దార్లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 6 గ్యారంటీలు, 420 హామీలు వెంటనే అమలు చేయాలి: ఏరుకొండ నరసింహ




**పెద్దవూర, మార్చి 16 (నేటి దర్శిని):** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు మరియు 420 హామీలను వెంటనే బడ్జెట్‌లో చేర్చి అమలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పెద్దవూర మండల కేంద్రంలో బీజేపీ నాగార్జునసాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కంకణాల నివేదిత రెడ్డి ఆదేశాల మేరకు మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ పద్మ ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీదేవికి వినతి పత్రం సమర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ నల్గొండ జిల్లా కార్యదర్శి ఏరుకొండ నరసింహ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు 6 గ్యారంటీలు, 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని, కానీ రెండున్నర సంవత్సరాలు గడిచినా వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు.రైతులు రబీ సీజన్‌లో జనవరిలో నారు పోసి, డిసెంబరులో నాట్లు వేసి మార్చి--ఏప్రిల్‌లో వరి కోతలు కోస్తారని, అయినా ఇప్పటి వరకు యాసంగి రైతు భరోసా కింద ఒక్క రూపాయి కూడా రైతుల ఖాతాల్లో జమ కాలేదని అన్నారు. ఇదేనా కాంగ్రెస్ ప్రజాపాలన అని ప్రశ్నించారు.ఇప్పటికైనా బడ్జెట్‌లో వృద్ధులకు, వితంతువులకు రూ.4,000, వికలాంగులకు రూ.6,000 పెన్షన్ ఇవ్వాలని, విద్యార్థులు మరియు నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ అమలు చేయాలని, మహిళా విద్యార్థులకు స్కూటీలు ఇవ్వాలని, మహిళలకు నెలకు రూ.2,500 అందించాలని డిమాండ్ చేశారు.అలాగే కళ్యాణలక్ష్మి కింద తులం బంగారం ఇవ్వాలని, ఉపాధి హామీ కూలీలకు రూ.15 వేల చెల్లించాలని, రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ చేసి రైతు భరోసాను ఎకరాకు రూ.15 వేల వరకు పెంచాలని కోరారు. కౌలు రైతులకు కూడా రైతు భరోసా వర్తింపజేయాలని, దళిత బంధు కింద రూ.15 లక్షలు అందించాలని, భూమిలేని పేదలకు భూ పంపిణీ చేయాలని, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా ఇల్లు లేని ప్రతి పేదవారికి ఇళ్లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జూలకంటి మట్టారెడ్డి, రామావత్ సుమన్ నాయక్, బీజేపీ సీనియర్ నాయకులు జగన్ నాయక్, వెంకటయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# అనాథ పిల్లల మధ్య ప్రణయ్ అగర్వాల్ పుట్టినరోజు వేడుకలు







**ఎల్.బి.నగర్, మార్చి 16 (నేటి దర్శిని):** కృష్ణ గోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం సొసైటీ కార్యదర్శి కుమారుడు ప్రణయ్ అగర్వాల్ పుట్టినరోజును సమితి సభ్యులు మరియు పిల్లలతో కలిసి ఆనందంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పిల్లల మధ్య కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు..ఈ కార్యక్రమంలో కృష్ణ గోపాల్ సేవ సమితి అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్, కోశాధికారి కుష్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్ గుప్తా, ఈసీ సభ్యులు సిద్ధార్థ్ పాల్చమ్ పాకా, సతీష్ యాదవ్, సునీల్ దారాడే తదితరులు పాల్గొని ప్రణయ్ అగర్వాల్‌కు హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. పిల్లలతో కలిసి పుట్టినరోజు జరుపుకోవడం ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పిల్లలతో అనుబంధాన్ని పెంపొందించుకోవడం సమితి లక్ష్యమని సభ్యులు తెలిపారు.


# తెలంగాణ ఉద్యమంలో పోరాడిన నాయకులను కాంగ్రెస్ పార్టీ గుర్తించడం పట్ల హర్షనీయం

- మంథని డివిజన్ మీడియా విలేకర్ల సమావేశంలో ఉద్యమకారుల డివిజన్ ఫోరం కన్వీనర్ రాజిరెడ్డి విద్యార్థి నాయకుడు డిగంబర్




**(నేటి దర్శిని):మంథని,మార్చి16:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కొరకు తెలంగాణ ఉద్యమంలో పోరాడిన ఉద్యమకారులు అందరికీ 250 గజాల ఇంటి స్థలం,25,000 వేల రూపాయల పెన్షన్,హెల్త్ కార్డ్స్,ఐడి కార్డులు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఆ మాటకు కట్టుబడి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆ మాటను స్వాగతిస్తూ కమిటీ ఏర్పాటు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.అదే విధంగా తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసిన వారందరినీ గుర్తించాలని వారు కోరారు.కేవలం జైలుకు వెళ్లి ఎఫ్ఐఆర్ నమోదైన వాళ్ళనే కాకుండా పోరాటం చేసిన విద్యార్థి నాయకులను ఉద్యమకారులందరినీ కూడా కమిటీ తీసుకోని వారందరికీ కూడా ఉద్యమ ఫలాలు అందాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంథని డివిజన్ మీడియా కార్యాలయంలో సోమవారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం,అభివృద్ధి కొరకు కమిటీ వేయడానికి ముందుకు వచ్చినటువంటి తెలంగాణ ఐటి,పరిశ్రమల శాఖమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు,బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు,అద్దంకి దయాకర్,కేశవరావు, సీమ శ్రీనివాస్ కు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తరపున వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం డివిజన్ కన్వీనర్ గోగుల రాజిరెడ్డి,తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకుడు బెజ్జంకి డిగంబర్ తదితరులు పాల్గొన్నారు..

# మంథనిలో పారిశుధ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించిన మున్సిపాలిటీ కార్యవర్గం



**మంథని, మార్చి16:(నేటి దర్శిని):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమములో భాగంగా మంథని మున్సిపల్ చైర్ పర్సన్ ఒడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యములో సోమవారం రోజున మంథని మున్సిపల్ పరిధిలోని లైన్ గడ్డ,బొక్కల వాగు కట్టపై ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో ముండ్ల పొదలు తొలగించి మురికి కాలువలు,రోడ్లను శుభ్రం చేయించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజలు చెత్తను బయటపడ వేయకుండా తడి చెత్త,పొడి చెత్తగా వేరు చేసి సానిటేషన్ సిబ్బందికి ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి,పాలక వర్గ సభ్యులు సమ్మయ్య,స్రవంతి,వంశీ ప్రజలు పాల్గొన్నారు..

## పారిశుద్ధ్య కార్మికులకు
# హెల్త్ క్యాంప్ నిర్వహణ



**(నేటి దర్శిని):/కోరుట్ల మార్చి 16:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భా గంగా మున్సిపల్ కార్యాలయంలో ఆరోగ్య పరిరక్షణ కు హెల్త్ క్యాంప్ ను పారిశు ద్ధ్య సిబ్బందికి అన్ని రకాల రక్త పరీక్షలు చేసే కార్యక్ర మం మున్సిపల్ చైర్మన్ మై లారపు లింబాద్రి చేతుల మీ దుగా అవసరమైన వారికి మందులు ఉచితంగా అంద జేశారు.ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి చైర్మన్ పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్యంగా ఉంటే నే మన మెట్ పల్లి పట్టణం క్లీన్ గా ఉంటుంది అని అ న్నారు.ఈ శిబిరంలో పాల్గొ న్న పారిశుద్ధ సిబ్బందికి రక్త పరీక్షలు, బీపీ, మధుమేహం వంటి వ్యాధులకు పరీక్షలు చేయించడం జరిగిందని తె లిపినారు పారిశుధ్య సిబ్బం ది ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చే యకుండా ప్రభుత్వ సౌక ర్యాలను చేసుకో వాలని ఉద్దేశంతో ఈ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని తెలిపారు అనంతరం వైద్యు ల సూచన మేరకు పారిశు ధ్య సిబ్బందికి ఉచిత మం దులు ఇవ్వడం జరిగిందని సూచించారు.ఈ కార్యక్ర మంలో కౌన్సిలర్స్ గుడికం దుల అజయ్, మాసుల ప్రవీ ణ్ ,బత్తుల నరేష్, నును గొండ నరేష్ నాయకులు జ క్కం బాబు, అరిగేల రాకేష్ , డి ఈ నాగేశ్వరరావు, సాని టరీ ఇన్స్పెక్టర్ రాజ్ కుమా ర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్, హెల్త్ సిబ్బం ది డాక్టర్ అంజిత్ రెడ్డి,డాక్టర్ నాగార్జున, సూపర్వైజర్ జ గన్నాథం, ఏ ఎన్ ఎం ఎస్ శారదా, సునీత, సుజాత, వినీత, నరేష్, నిజాం, పారి శుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు

# రికార్డులు,రిజిస్టర్లను పరిశీలించిన ప్రిన్సిపాల్




**(నేటి దర్శిని):/కోరుట్ల మార్చి 16:**
ప్రజా పాలన - ప్రగతి ప్రణా ళిక కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం రో జున అకాడమిక్ ఆడిటింగ్ సంబంధించిన వివిధ రిజిస్ట ర్లు, రికార్డులను కళాశాల ప్రి న్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య పరిశీలించారు.ఈ సంద ర్భంగా 2024-2025 ఆర్థిక సంవత్సరానికి గాను అకాడ మిక్ ఆడిట్ త్వరలో జరగ నుందని ,అందుకు సంబం ధించిన అటెండెన్స్ రిజిస్ట ర్లు, మార్కుల రిజిస్టర్లు, బో ధనకు సంబంధించి వివిధ రికార్డులు,రిజిస్టర్ లను ప రిశీలించారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ మాట్లాడు తూ, అన్ని రికార్డులను పూ ర్తి చేసి సిద్ధంగా ఉంచాలని బోధనా సిబ్బందికి సూచిం చారు. ఈ కార్యక్రమంలో క ళాశాల వైస్ ప్రిన్సిపాల్ దే వన్న, కళాశాల అకాడమిక్ కో- ఆర్డినేటర్ బిల్ల రాజేంద ర్ , కామర్స్ హెచ్ ఓ డి మ నోజ్ కుమార్, లెక్చరర్లు అం జయ్య, శ్రీకాంత్, సత్యశోధ న్ , దశరథం తదితరులు పాల్గొన్నారు.

## జల సంరక్షణలో కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీకి ఐడబ్ల్యూఎఫ్ అవార్డు




**హైదరాబాద్, మార్చి 16 (నేటి దర్శిని):**
జల సంరక్షణ, మలినజల శుద్ధి నిర్వహణలో వినూత్న సాంకేతికతలను అమలు చేస్తూ ముందంజలో నిలుస్తున్న కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ(కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్-కెఎల్ఈఎఫ్) కు ప్రతిష్ఠాత్మకమైన 'లీడింగ్ వేస్ట్వాటర్ ట్రీట్మెంట్ అండ్ మేనేజ్మెంట్ మోడల్ అవార్డు' లభించిందని యూనివర్సిటీ చాన్సలర్ కోనేరు సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ అవార్డును ఇండియా వాటర్ ఫౌండేషన్(ఐడబ్ల్యూఎఫ్) ప్రదానం చేసినట్లు తెలిపారు. ఈ గుర్తింపు వాటర్ ట్రాన్స్వర్సాలిటీ గ్లోబల్ అవార్డ్స్ అండ్ కాన్క్లేవ్ 2026 కార్యక్రమంలో భాగంగా ప్రకటించినట్లు చెప్పారు. న్యూఢిల్లీ లో జరిగిన పురస్కార ప్రదానోత్సవంలో లోక్సభ స్పీకర్ ఓమ్ బిర్లా చేతుల మీదుగా కేఎల్ఇఎఫ్ ప్లానింగ్ అండ్ డెవలప్మెంట్ విభాగం సీనియర్ డైరెక్టర్ కమాండర్ గురుమూర్తి గంగాధరన్ అవార్డు స్వీకరించారని తెలిపారు.

## మొక్కలు నాటుడు...
# పెద్ద చెట్లను నరుకుడు..!

- పాఠశాల ప్రాంగణంలో మహా వృక్షాల నరికివేతపై ఆరోపణలు
- విద్యార్థులతో పనులు చేయించారా..? బోయవడా స్కూల్ ఘటనపై సందేహాలు
- అనుమతి లేకుండా చెట్ల నరికివేత... వాల్టా చట్టం ఉల్లంఘన?
- రూ.30 వేల జరిమానాతో కేసు ముగిసిందా..?
- బాధ్యులపై చర్యలు తీసుకుంటారా..? అధికారులపై ప్రశ్నలు







**నల్లగొండ, మార్చి16 (నేటి దర్శిని):**
నల్లగొండ జిల్లా కేంద్రంలోని బోయవడా ప్రభుత్వ అర్బన్ రెసిడెన్షియల్ బాయ్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో మహా వృక్షాల నరికివేత ఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పాఠశాల ప్రాంగణంలో ఉన్న పెద్ద పెద్ద చెట్లను ఆదివారం సెలవు రోజు ఎవరూ లేని సమయంలో నరికివేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనకు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అంజలి ఆదేశాలే కారణమని కూడా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ విషయాన్ని నేటి దర్శిని నల్లగొండ ప్రతినిధి ప్రత్యక్షంగా పరిశీలించి గుర్తించినట్లు సమాచారం.

**విద్యార్థులతో పనులు చేయించారా..?**
చెట్లను నరికిన అనంతరం వాటి కొమ్మలను తొలగించే పనిలో పాఠశాల విద్యార్థులనే ఉపయోగించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాఠశాలలో చదువుతున్న పిల్లలను కూలీలుగా మార్చి పనులు చేయించారనే వార్తలు స్థానికంగా ఆగ్రహానికి దారితీస్తున్నాయి.

**చెట్లను ఎండబెట్టేందుకు రసాయనాలు..?**
చెట్లను నరికివేయడానికి ముందు వాటిని ఎండబెట్టేందుకు గమిజన్ పొడి, యాసిడ్ వంటి రసాయనాలను చెట్లకు పోశారని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ చర్యలపై అధికారికంగా విచారణ జరపాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

అనుమతి లేకుండా నరికివేత..?
ఈ ఘటనపై పాఠశాల స్పెషల్ ఆఫీసర్ అంజలిని వివరణ కోరగా, "చెట్లు నరికేందుకు ప్రత్యేక అనుమతి తీసుకోవాలని మాకు తెలియదు" అని సమాధానం ఇచ్చినట్లు సమాచారం.

**రూ.30 వేల జరిమానాతో ముగిసిందా..?**
చెట్ల నరికివేతపై అటవీ శాఖ అధికారులతో రూ.30 వేల జరిమానా చెల్లించేలా ఒప్పందం కుదిరిందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే ఇంత పెద్ద ఘటనపై కేవలం జరిమానాతోనే ముగించేందుకు ప్రయత్నిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**వాల్టా చట్టానికి తూట్లు..?**
అనుమతి లేకుండా చెట్లు నరికితే వాల్టా (Water, Land and Trees Act) చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ ఘటనలో నిజంగా విచారణ జరుగుతుందా? బాధ్యులపై చర్యలు తీసుకుంటారా? అనే ప్రశ్నలు ప్రస్తుతం ప్రజల్లో ఉత్పన్నమవుతున్నాయి.
ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో చెట్లను నరికేందుకు ఎవరు అనుమతి ఇచ్చారు? విద్యార్థులతో పని చేయించారనే ఆరోపణలు నిజమేనా? వాల్టా చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటారా? అనే అంశాలపై అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

## అపోహలొద్దు..
# హెచ్‌పీవీ వ్యాక్సిన్ సురక్షితమైనది









- సర్వికల్ క్యాన్సర్‌ను 90 శాతం వరకు నివారించగలదు
- సీహెచ్ఎస్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ చాందిని
- 14 ఏళ్ల బాలికలు తప్పనిసరిగా టీకా తీసుకోవాలి-పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్
- పీఐబీ ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన కార్యక్రమం



**హైదరాబాద్,మార్చి16 (నేటి దర్శిని):**
సర్వికల్ క్యాన్సర్‌ను నివారించే హ్యూమన్ పాపిలోమావైరస్(హెచ్‌పీవీ) వ్యాక్సిన్‌పై బాలికలకు అవగాహన కల్పించేందుకు పత్రికా సమాచార కార్యాలయం(పీఐబీ) - హైదరాబాద్ 'వార్త' పేరిట అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ముషీరాబాద్‌లోని ప్రభుత్వ పాఠశాలలో ఈ కార్యక్రమం జరిగింది. 14 ఏళ్ల బాలికలను వ్యాక్సిన్ తీసుకునేలా ప్రోత్సహించేందుకు, అనుమానాలను నివృత్తి చేసేందుకు పీఐబీ ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ కార్యక్రమానికి పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్(ఏడీజీ) శ్రీమతి శృతి పాటిల్ హాజరై మాట్లాడుతూ... ఆరోగ్యవంతమైన భారతదేశ నిర్మాణమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టిందని పేర్కొన్నారు. సర్వికల్ క్యాన్సర్ నివారణ కోసం 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందిస్తోందని, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. 14 ఏళ్ల వయస్సు గల బాలికలు తప్పనిసరిగా హెచ్‌పీవీ టీకా తీసుకోవాలని, వ్యాక్సిన్ పట్ల తల్లిదండ్రులు, స్నేహితులకు సైతం అవగాహన కల్పించాలని సూచించారు. సెంట్రల్ హెల్త్ సర్వీసెస్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చాందిని మాట్లాడుతూ... హెచ్‌పీవీ వ్యాక్సిన్ పట్ల ఉన్న అనుమానాలు, అపోహలను నివృత్తి చేశారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, మహిళల్లో గర్భం, రుతుచక్రానికి సమస్యలు వస్తాయనే ప్రచారాలు అవాస్తవమని స్పష్టం చేశారు. హెచ్‌పీవీ వ్యాక్సిన్ సురక్షితమైనదని, సర్వికల్ క్యాన్సర్‌ను 90 శాతం వరకు నివారిస్తుందని తెలిపారు. భారత్‌లో మహిళలకు ఎక్కువగా వస్తున్న క్యాన్సర్‌లలో సర్వికల్ క్యాన్సర్ రెండోదని, హెచ్‌పీవీ వ్యాక్సిన్‌తో ఈ క్యాన్సర్‌ను నివారించవచ్చని చెప్పారు. ఈ వ్యాక్సిన్ పలు ఇతర రకాల క్యాన్సర్ల నివారణకు సైతం ఉపయోగపడుతుందని అన్నారు. సర్వికల్ క్యాన్సర్ నివారణ కోసం కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి 28న దేశవ్యాప్తంగా 90 రోజుల పాటు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపట్టిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను ఉచితంగా ఇస్తోంది. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో కమ్యూనికేషన్(సీబీసీ) డిప్యూటీ డైరెక్టర్ కరీనా, అసిస్టెంట్ డైరెకర్లు శ్రీనివాసరావు, కోటేశ్వర రావు, ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ శివచరణ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పీఐబీ, సీబీసీ సిబ్బంది పాల్గొన్నారు.






## ఫస్ట్ డే షూట్‌లో పవన్ కల్యాణ్ నన్ను అడిగిన ప్రశ్న అదే


### ఉస్తాద్ భగత్ సింగ్ బ్యూటీ రాశీఖన్నా

టాలీవుడ్ స్టార్ యాక్టర్ పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోన్న ఈ మూవీలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుండగా.. రాశీఖన్నా కీ రోల్ పోషిస్తోంది. ఉస్తాద్ భగత్ సింగ్ మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రమోషన్స్‌లో భాగంగా రాశీఖన్నా మీడియాతో చేసిన చిట్‌చాట్‌లో పలు ఆసక్తికర విషయాలను షేర్ చేసుకుంది.పవన్ కల్యాణ్ సినిమా అని తెలియగానే చాలా ఎక్జయిట్‌మెంట్‌తో కథ వినకముందే సినిమాకు ఒకే చెప్పానంది రాశీఖన్నా. నా తొలి సినిమా నుంచి పవన్ కల్యాణ్ స్టార్‌డమ్ గురించి, పవనిజం గురించి చాలా వింటున్నా. అప్పటి నుంచి ఆయనతో ఒక్కసారైనా నటించాలని అనుకునేదాన్ని. ఉస్తాద్ భగత్ సింగ్‌తో నా కల నెరవేరింది. ఇందులో నేను శ్లోక అనే మోడ్రన్ యువతి పాత్రలో కనిపిస్తా. నాతోపాటు ప్రతీ పాత్ర కథలో చాలా ప్రాధాన్యత ఉంటుంది. ఇందులో నేను మాస్ సాంగ్‌లో కనిపిస్తా. ఆ పాటకు డ్యాన్స్ చేయడాన్ని, షూటింగ్‌ను చాలా బాగా ఎంజాయ్ చేశానంటూ చెప్పుకొచ్చింది. పవన్ కల్యాణ్ సాదాసీదాగా ఉండే వ్యక్తి. ఎప్పుడూ బుక్స్ చదువుతుంటారు. ఆయన తొలి రోజు షూటింగ్‌లో మీరు నటి అవ్వాలనుకున్నారా..? అని నన్ను అడిగారు. నిజానికి తాను ఐఏఎస్ ఆఫీసర్ అవుదామనుకున్నానని ఆయనతో చెప్పాను. పవన్ కల్యాణ్ తక్కువగా మాట్లాడుతారు.. కానీ ఆయన ప్రతీ మాటకు ఒక విలువ ఉంటుంది. ఆయన ఎప్పుడూ ప్రజల గురించి ఆలోచిస్తుంటారంది రాశీఖన్నా. హరీష్ శంకర్‌కు మాస్ ఆడియెన్స్ పల్స్ చాలా బాగా తెలుసు. నిద్ర లేకుండా అవిశ్రాంతంగా సినిమా కోసం పనిచేశారు. 120 రోజుల్లో చేయాల్సిన షూటింగ్‌ను 40 రోజుల్లోనే పూర్తి చేశారు. సెట్స్‌లో తరచూ పంచ్ డైలాగ్స్ రాసేవారు. ఆయన నుంచి చాలా నేర్చుకున్నానని చెప్పింది రాశీఖన్నా. ఇప్పుడీ కామెంట్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ఈ మూవీలో పార్థీబన్ విలన్‌గా నటిస్తుండగా.. గౌతమి, కేఎస్ రవికుమార్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ మూవీకి దేవీ శ్రీ ప్రసాద్ పాటలు కంపోజ్ చేస్తుండగా.. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ వర్క్ ఎస్ థమన్ చేస్తున్నాడు.

## సల్మాన్ ఖాన్ బ్యాటిల్ ఆఫ్ గల్వాన్‌కు ‘మాతృభూమి’ టైటిల్..

### ఇంతకీ పేరు ఎందుకు మార్చారో..?

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం ‘బ్యాటిల్ ఆఫ్ గల్వాన్’. అపూర్వ లాఖియా దర్శకత్వంలో భారతదేశం-చైనా సరిహద్దులో 2020లో జరిగిన గల్వాన్ లోయ సంఘటన ఆధారంగా వార్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రంలో బాలీవుడ్ భామ చిత్రాంగద సింగ్ హీరోయిన్‌గా నటిస్తోంది. రిలీజ్ టైం దగ్గర పడుతున్న క్రమంలో ఈ ప్రాజెక్ట్ ఊహించని నిర్ణయంతో వార్తల్లో నిలిచింది.ఈ మూవీ టైటిల్‌ను బ్యాటిల్ ఆఫ్ గాల్వన్ నుంచి ‘మాతృభూమి’గా మార్చారు. కొత్త టైటిల్‌తో డిజైన్ చేసిన పోస్టర్‌ను కూడా ఆన్‌లైన్‌లో విడుదల చేశారు మేకర్స్. అయితే అనూహ్యంగా చేసిన టైటిల్ మార్పు ఇంతకీ కారణమే ఉంటుందా..? అని అభిమానులు, మూవీ లవర్స్‌లో క్యూరియాటీ పెంచుతోంది. ఈ మూవీ టీజర్ విడుదలైన తర్వాత ఈ చిత్రంలో గాల్వన్ యుద్ధానికి సంబంధించి వాస్తవాలను వక్రీకరిస్తున్నారంటూ చైనీస్ స్టేట్ రన్ చేస్తున్న మీడియా కొత్త వివాదానికి తెరలేపింది. అయితే దీనిని భారత ప్రభుత్వ నిషేధంగా కంటే కూడా బాహ్యంగా రాజకీయ ఎదురుదెబ్బగా భారత నివేదికలు పేర్కొంటున్నాయి. ఈ క్రమంలో తాజాగా సల్మాన్ ఖాన్ అండ్ టీం తీసుకున్న టైటిల్ మార్పుతో ఇక వివాదానికి ముగింపు పడ్డట్టేనని.. ఒరిజినల్ టైటిల్‌పై వచ్చిన అభ్యంతరాల ఫలితంగా మేకర్స్ ఇలాంటి నిర్ణయం తీసుకుందని కొత్త పోస్టర్‌తో క్లారిటీ ఇచ్చేశారు మేకర్స్. ఈ మూవీలో సల్మాన్ ఖాన్ తెలంగాణకు చెందిన వీర సైనికుడు, గల్వాన్ వీరుడు కల్నల్ సంతోష్ బాబు పాత్రలో కనిపించబోతున్నట్టు బీటౌన్ సర్కిల్ సమాచారం. కాగా దీనిపై మేకర్స్ నుంచి అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది. సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ కాంబోలో వస్తోన్న తొలి సినిమా ఇది.




## నేను చేయాల్సిన సినిమా ఆమె చేసి బ్లాక్ బస్టర్ అందుకుంది

అందాల రాక్షసి సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది అందాల భామ లావణ్య త్రిపాఠి. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆ సినిమాలో క్యూట్ పర్ఫామెన్స్ తో ప్రేక్షకులను కట్టిపడేసింది. ఆతర్వాత వరుసగా అవకాశాలు అందుకుంది. బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేసినా లావణ్యకు చెప్పుకోదగ్గ హిట్ మాత్రం పడలేదు. కానీ టాలీవుడ్ లో యంగ్ హీరోలందరి సరసన నటించి మెప్పించింది. ఇక ఈ అమ్మడు మెగా హీరోవరుణ్ తేజ్ ను ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే.. ఈ ఇద్దరూ కలిసి రెండు సినిమాల్లో నటించారు. అదే సమయంలో ప్రేమలో పడటంతో పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకొని ఒక్కటయ్యారు లావణ్య, వరుణ్.ఈ జంటకు ఓ కొడుకుకూడా ఉన్నాడు. పెళ్లి తర్వాత లావణ్య సినిమాలు కంటిన్యూ చేస్తుంది. అయితే ఇంతకు ముందులా కాకుండా ఇప్పుడు ఆచితూచి సినిమాలు చేస్తుంది. ఇటీవలే ఓటీటీ కోసం ఓ సినిమా చేసింది లావణ్య. ఇదిలా ఉంటే లావణ్య ఓ బ్లాక్ బస్టర్ సినిమాను మిస్ చేసుకుందట. ఇటీవల లావణ్య త్రిపాఠి వరుసగా ఇంటర్వ్యూల్లో పాల్గొంటుంది. అలాగే ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. కెరీర్ లో మిస్ చేసుకున్న బిగ్ బ్లాక్ బస్టర్ సినిమా ఏదైనా ఉందా అన్న ప్రశ్నకు ఆసక్తికర సమాధానం చెప్పింది.ఓ సినిమా ఆఫర్ వచ్చినప్పుడు కథ వినకుండానే నో చెప్పా.. అయితే ఆతర్వాత కథ తెలిసినప్పుడు సినిమా చేయాలని ఆశపడ్డా.. కానీ అప్పటికే అవకాశం చేజారిపోయిందని తెలిపింది. ఆతర్వాత ఆ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యిందని తెలిపింది లావణ్య. ఆ సినిమా ఎదో కాదు. విజయ్ దేవరకొండ, రష్మిక కలిసి నటించిన గీత గోవిందం. ఈ సినిమాలో ముందుగా హీరోయిన్ పాత్ర కోసం లావణ్యను సంప్రదించారట.. కొన్ని కారణాల వల్ల ఆమె నో చెప్పడంతో రష్మిక మందన్న ఆ ఛాన్స్ అందుకుందట. ఇక గీత గోవిందం సినిమాతో ఫ్రెండ్స్ గా మారిన విజయ్, రష్మిక ప్రేమలో పడి ఇటీవలే పెళ్లి చేసుకొని ఒక్కటయ్యారు.



## నమో నమో నారాయణే..

ప్రసిద్ధ దేవాలయాలు, నేలమాళిగలు, నిధి నిక్షేపాలు.. తదితర అంశాల మేళవింపుగా రూపొందుతున్న పానిండియా మైథలాజికల్ యాక్షన్ అడ్వెంచర్ ‘నాగబంధం’. విరాట్‌కర్ణ హీరోగా అభిషేక్ నామా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి కిశోర్ అన్నపురెడ్డి, నిషితా నాగిరెడ్డి నిర్మాతలు. నిర్మాణ దశలో ఉన్న ఈ సినిమా వేసవిలో విడుదల కానుంది. ప్రచారంలో భాగంగా ‘నమోరే.. నమో నమోరే.. నమో నమో నారాయణే..’ అంటూ సాగే భక్తిరసాత్మక గీతాన్ని మేకర్స్ ఆదివారం విడుదల చేశారు. ఆధ్యాత్మికత, కళాత్మకత ప్రతిబింబించేలా ఈ పాట రూపొందింది. విష్ణుదేవుని స్తుతిగా తయారైన ఈ గీతాన్ని శ్రీహర్ష ఈమని రాయగా, జునైద్‌కుమార్, అభే స్వరపరిచారు. సింధూజా శ్రీనివాసన్, ఐశ్వర్య దారూరి ఆలపించారు. గణేశ్ ఆచార్య, శ్రేష్ఠి వర్మ కొరియోగ్రఫీ అందించారు. రెండువేలమంది నర్తకీమణులు ఈ పాటలో భాగమయ్యారు. నభా నటేష్, దక్ష నగార్కర్ హావభావాలు, నాట్యవిన్యాసాలు పాటకు ఆకర్షణగా నిలిచాయి. తిరువనంతపరం పద్మనాభస్వామి ఆలయాన్ని తలపించేలా కళాదర్శకుడు అశోక్‌కుమార్ వేసిన సెట్ పాటకు నిండుదనాన్ని తెచ్చింది. ఈ చిత్రానికి నిర్మాణం: చీ×ఖ స్టూడియోస్, అభిషేక్ పిక్చర్స్.


**Published and Owned By Katta Hima Pavani Published at H.No:4-8-301/34SP, Sathya Nagar Colony, Hayath Nagar, Ranga Reddy, Telangana-501505. Printed at Smilys Online 6-7-48, Vanasthalipuram Shopping Complex, Ranga Reddy District, Telangana-500070, Editor: Katta Hima Pavani, PRGI NO: TGTEL/25/A0471, Phone: 94920 33365**